# సూర్య

నేటి దినపత్రిక

శుక్రవారం 01 డిసెంబరు 2023 పేజీలు 8

గుంటూరు పల్నాడు


## డిసెంబర్ 2,3 తేదీల్లో ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ డేస్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ బూత్ ల్లో డిసంబర్ 2 మరియు 3 తేదీల్లో (శని,ఆదివారాల్లో) ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ని నిర్వహిస్తున్నామని నగర కమిషనర్, తూర్పు ఈ.ఆర్.ఓ. కీర్తి చేకూరి గురువారం

మిగతా 3లో..

## చంద్రబాబు ముందస్తు బెయిల్ పై హైకోర్టు కీలక



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** చంద్రబాబును సీఐడీ కేసులు వెంటాడుతున్నాయి ఇప్పటికే స్కిల్ కేసులో రిమాండ్ ఎదుర్కొన్న చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు బెయిల్ పై సీఐడీ సుప్రీంకు అప్పీల్ వెళ్లింది. ఈ కేసు విచారణను సుప్రీం వచ్చే నెల 8వ తేదీకి

మిగతా 3లో..

## పట్టణ ప్రజలకు కనీససౌకర్యాలు కల్పించండి



**తెనాలి, మేజర్ న్యూస్** తెనాలి మునిసిపాలిటీలో గురువారం కౌన్సిల్ సమావేశం జరగుతుంటే క్రింద తెనాలి బిజెపి అధ్యక్షులు మంచాల రత్నరాజు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు అ ధర్నా చేయడం జరిగింది .ముఖ్యంగా మున్సిపా లిటీ పరిధిలో ఉన్న సమస్యల పై దృష్టిసా రించాలని డిమాండ్ చెస్తూ భారతీయ జనత

మిగతా 3లో..

### చట్టాలు బుట్ట దాఖలు

చట్టాలు బుట్ట దాఖలు అవుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు నీటి మీద రాతలు అయ్యాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. కోడి వ్యర్థాల పై చర్యలకు మున్సిపల్ శాఖ మీనమేషాలు లెక్కిస్తుంది. పర్యావరణం , ప్రజారోగ్యాన్ని ప్రజారోగ్య శాఖ గాలికొదిలేసింది. అక్రమార్కుల పై ఉక్కుపాదం మోపాల్సిన పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. కోడి వ్యర్థాల అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన రవాణా శాఖ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. అక్రమార్జన చేస్తున్న వారి అడుగులకు రెవెన్యూ శాఖ మడుగులు ఒత్తుతుంది. సమాచార హక్కు చట్టం -2005 ద్వారా సమాచారం కోరిన అర్జీదారులకు అధికారులే తప్పుడు సమాచారంతో బురిడీ కొట్టిస్తున్నారు. గుంటూరు జిల్లాలో అధికారాలను విస్మరిస్తున్న అధికారుల పై చర్యలకు హై కోర్టును ఆశ్రయిస్తున్న సామాజిక , పర్యావరణ వేత్తలు.

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!



### కోడి వ్యర్థాలతో చేపల సాగుపై చర్యలకు కలెక్టర్ ఆదేశం

- కలెక్టర్ ఆదేశాలను బుట్ట దాఖలు చేస్తున్న సంబంధిత అధికారులు
- ప్రజారోగ్యాన్ని , పర్యావరణాన్ని కాపాడండో.. అంటూ పర్యావరణ వేత్తల గగ్గోలు
- ఎం హెచ్ ఓ పై కేసు నమోదుకు హై కోర్టును ఆశ్రయించిన ఆర్టీఐ యాక్టివిస్ట్
- ఆర్టీఐ అర్జీదారునికి తప్పుడు సమాచారం ఇచ్చిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎం హెచ్ ఓ)
- కోడి వ్యర్థాల రవాణాను అడ్డుకోని అధికార యంత్రాంగం
- గుంటూరు కార్పొరేషన్ చర్యల పట్ల పెదవి విరుస్తున్న సామాన్య జనం

మిగతా 3 లో..

## రాజకీయం కోసమా..!

- నీటి కోసమైతే అర్ధరాత్రి హై డ్రామా ఎందుకని ప్రశ్న
- సీసీ కెమెరాలు పగలగొట్టాల్సిన అగత్యం ఎందుకు
- రాజకీయం కోసమే చేశారంటున్నా ప్రతిపక్షాలు
- నీటి కోసమైతే కృష్ణ ట్రిబ్యునల్ ఉంది కదా



**నేటి దినపత్రిక సూర్య పల్నాడు బ్యూరో:** వ్యూహాత్మక రాజకీయాలు మొదలయ్యాయి. అధికార వైసిపి టిడిపి మధ్య సాగుతున్న అధికార పరంపరలో హైడ్రోమాలు చోటుచేసుకుంటున్నాయి. పార్టీల వ్యూహాత్మకతలో కొన్ని ప్రభుత్వ వ్యవస్థలు పాలుపంచుకుంటున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కొన్ని వ్యవస్థల మీద నమ్మకం కోల్పోతున్న ప్రజలకు మరింత భూతం ఇచ్చే విధంగా కొన్ని వ్యవస్థలు పనిచేస్తున్నాయి. దీంతో భవిష్యత్తు రాజకీయాలలో వ్యవస్థలు కూడా పాలుపంచుకునే దుస్థితికి వచ్చాయి. వ్యవస్థల్ని దుర్వినియోగం చేయడంలో ఆ పార్టీ ఈ పార్టీ అని కాదు... అన్ని పార్టీలు తన అధికార దర్పంలో పూలలాడుతున్నాయి. ఇదిలా ఉండగా, సాగు

మిగతా 3లో..

## అద్దె భవనాల్లో కునారిల్లుతున్న అంగన్వాడి కేంద్రాలు



- మరమ్మత్తులకు చేరిన ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలు
- నామమాత్రంగానే అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ

**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** స్త్రీ శిశు సంరక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమగ్ర స్త్రీ శిశు సంరక్షణ ప్రాజెక్టు పరిధిలోని అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలు సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. కాలం చెల్లిన అరకుర వసతులతో ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు మరమ్మత్తులకు చేరాయి. పొన్నూరు నియోజకవర్గం పరిధిలోని ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 241 అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వాటిలో పొన్నూరు మండలం లో 85 కేంద్రాలు కాగా 37 సొంత భవనాలు,16 రెంట్ ఫ్రీ, 32 అద్దె భవనాల్లో అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నారు.

వివరాలు నేటి సంచికలో..



## వృధ్ధులకు అన్నదానం

**తెనాలి, మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యోగా సేవ కేంద్రం ఆధ్వర్యంలో యోగ సభ్యులు కన్నెగంటి పిచ్చయ్య మాస్టారు సతీమణి సుశీల దేవి పుట్టినరోజు సందర్భంగా బుర్రిపాలెం రోడ్ లోని గాంధీ ఆశ్రమంలో అన్నదానం పళ్ళ పంపిణీ కార్యక్రమము నిర్వహించారు. ఎస్ వి యోగ కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య పమాట్లాడుతూ పిచ్చయ్య మాస్టర్ గత 20 సంవత్సరాల నుంచి వృద్ధులకు దుప్పట్లు దోమతెరలు పేద స్కూలు పిల్లలకు పుస్తకాలు ఫీజులన చెల్లించిన వితరణశీలి అన్నారు. నిర్వాహకులు వజ్రాలలింగాచారిరామకోటేశ్వరావు ఆశ్రమ సిబ్బంది పాల్గేన్నారు.

## తెలంగాణలో భావోద్వేగాలను రెచ్చగొట్టడానికే హై డ్రామా

- చీకటి మిత్రుని గెలిపించుకోవడానికి సన్నాయి నొక్కులు
- నాలుగు నెలలుగా నీటి కోసం రైతాంగం తిప్పలు
- ప్రణాళికాబద్ధంగా చేయలేని సీఎం అసమర్థుడు
- కోడి కత్తి లాంటి డ్రామాలు పక్కన పెట్టు
- కృష్ణ ట్రిబ్యునల్‌లో నీటి కోసం చేసే సరైన వాదన వినిపించడంలేదు



**పిడుగురాళ్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణా తెలంగాణ ప్రజల భావి ఉద్యోగాలను రెచ్చగొట్టేందుకే సాగర కణాలపై హై డ్రామ సృష్టించారని గురజాల మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడిన డ్రామాలో భాగమే

మిగతా 3లో..

## మానవత్వం చాటుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్ :మానవత్వానికి మించిన మతం లేదు అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మరోసారి నిరూపించారు. నియోజవ కర్గంలో ప్రజల మేలు కోసం ఎన్నో పనులు చేసిన ఎమ్మెల్యే లబ్దిదారులకు సాయం అందించడంలో కూడా మానవత్వం చూపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు వచ్చిన ఇద్దరు లబ్దిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లారు. వారిని పరామర్శించి.. చెక్కులు అందజేశారు. అమరావతి మండలం మునుగోడు వాసి షేక్ మస్తాన్ వలి కు మంజూరైన రూ 2 లక్షలు,బంక బాబు కు రెండు లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందించారు. సాయం చేయడంతో పాటు అందిన సాయాన్ని నేరుగా ఇంటికి వచ్చి అందించిన ఎమ్మెల్యే కి లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ కార్యకర్తకు యువనేత డాక్టర్ కోడెల శివరాం పరామర్శ



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త గుత్తా శ్రీనివాసరావును సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం పరామర్శించారు. నకరికల్లు మండలం కండ్లగుంట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గుత్తా శ్రీనివాసరావు తల్లి గుత్తా వెంకాయమ్మ ఇటీవల మరణించారు. బంధువుల ఆహ్వానం మేరకు నేడు పార్టీ కార్యకర్త శ్రీనివాసరావు స్వగృహంలో జరుగుతున్న దశ దిన కార్యక్రమానికి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: పెద్దకూరపాడు మండల పరిధిలోని కన్నెగంట్ల గ్రామంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల నందు మొన్న జరిగినటువంటి జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మరియు ఈరోజు జరుగుతున్నటువంటి గురిజాడ వెంకట అప్పారావు గారి వర్ధంతి సందర్భంగాఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ సహకారంతో పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకునోటుబుక్కు, పెన్ను, పెన్సిల్,, ఎరైజర్, షార్నర్ మొదలగు విద్యాసామాగ్రిని విద్యార్థినీ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల Hm ఫౌండేషన్ సభ్యులు మాగులూరి కృష్ణారావు, కిరణ్ కుమార్ ,కుంచనపల్లి కొండవీటి ప్రసాద్,బండారుపల్లి సిద్దయ్య ,మోదుగులు చంద్రశేఖర్,వెంకట్రావు మరియు గ్రామ ఉపసర్పంచ్ గారు పెద్దలు పాల్గొన్నారు.

# ఓటు విలువ తెలుసుకొండి... తెలియచెప్పండి: ఎమ్మెల్యే నంబూరు




పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అర్హత ఉన్న యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. అమరావతి లోని R.V.V.N ప్రైవేట్ కళాశాలలో ఓటు హక్కు రిజిస్ట్రేషన్ గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే శంకరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టి సిపే షన్( స్వీప్) కార్యక్రమానికి పట్టణంలో ప్రచారం కల్పించడంతో పాటు ఓటర్ నమోదుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 2024 జనవరి 1 నాటికి ఓటు హక్కు లేని 18 సం.ఎలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. వోటు హక్కు లేని యువత లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. యువత నైతిక విలువలతో కూడిన ఓటింగ్ వైపు దృ ష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామ న్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ మిగల కుండా ఓటర్లుగా నమోదు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. డిసెంబర్ 9 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంద న్నారు. దరఖాస్తులపై అవగాహన కల్పించారు. మరిన్ని వివ రాలకు టోల్ ఫ్రీ నంబర్ 1950కు డయల్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

## శివ టవర్స్ విఐపి గెస్ట్ హౌస్ ప్రారంభ వేడుకల్లో డాక్టర్ కోడెల శివరాం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు, కోడెల కుటుంబానికి అత్యంత సన్నిహితులు గాడిపర్తి రామాంజనేయులు నూతనంగా నిర్మించిన శివ టవర్స్ విఐపి గెస్ట్ హౌస్ భవన ప్రారంభ వేడుకల్లో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం పాల్గొన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి, పల్నాటి పులి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు దివ్య ఆశీస్సులతో నరసరావుపేట పట్టణంలో ప్రారంభించిన శివ టవర్స్ విఐపి గెస్ట్ హౌస్ ప్రారంభ వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, పల్నాటి పులి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తనయులు యువనేత డాక్టర్ కోడెల శివరాం భవనాన్ని ప్రారంభించి మనస్ఫూర్తిగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు శాసనసభాపతిగా కొనసాగిన సమయంలో అత్యధిక నిధులతో రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా వీరాజుల్లుతున్న కోటప్పకొండను తీర్చిదిద్దారని అటువంటి ప్రాంతానికి అతి సమీపంలో ఇటువంటి భవన సముదాయాలు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. కోడెల కుటుంబం పై పల్నాడు ప్రజలు చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదని యువనేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ భూ హక్కుల చట్టం-27ను వెంటనే రద్దు చేయాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఏపీ భూ హక్కుల చట్టం–27ను వెంటనే రద్దు చేయాలని జై భీమ్ రావు భారత్ పార్టీ(జెబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ చేశారు.గురువారం సత్తెనపల్లి పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరుల తో మాట్లాడారు. ప్రజల స్థిరాస్తి విషయంలో వివాదాలు ఏర్పడితే కక్షిదారులు సివిల్ కోర్టులను ఆశ్రయించేవారని, వివాదాలు పరిష్కరించే అధికారం కోర్టులకే ఉండేదన్నారు. అయితే ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం కోర్టులకు సంబంధం లేకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలో రెవెన్యూ ట్రిబ్యునల్ కు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా, రాష్ట్ర స్థాయి ట్రిబ్యునల్‌లో న్యాయం జరగని పక్షంలో అప్పుడు మాత్రమే హై కోర్టుకు వెళ్లాల్సి ఉంటుం దని వివరించారు. దీనివలన రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. సాధారణ ంగా ఏదైనా ఒక చట్టాన్ని తీసుకొచ్చేటప్పుడు పలు మార్లు న్యాయనిపు ణులు, ప్రజాభిప్రాయ సేకరణ తీసుకుంటారని, అవేవి లేకుండా ఏక పక్ష నిర్ణయాలను బలవంతంగా ప్రజల నెత్తిపైన రుద్దటం ఏంటని ఆయన ప్రశ్నిం చారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ఈ చట్టాన్ని మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ లో అమలు చేటంలో ఆంతర్యం ఏంటని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు వలన వివిధ వర్గాల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు. ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని వివిధ ప్రాంతాల్లో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరిస్తు న్నారని సత్తెనపల్లి లో కూడా విధులు బహిష్కరించారని ఆయన తెలి పారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతనంగా తీసు కొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నాగులవరం లో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: మాచర్ల మండలం లోని నాగులవరం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ పథకాలపై దేశ ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు,లబ్ధిదారులపై పథకాల ప్రభావాన్ని తెలుసుకోవడం లక్ష్యంగా లబ్ది దారులకు వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమ అవగాహన సదస్సు నిర్వహించారు, అందులో భాగంగా మెడికల్ క్యాంపును నిర్వహించి. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చేశారు. విద్యార్థినిలకు బహుమతులు అదందజేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి,అంగన్వాడీ స్టాల్ ప్రారంభించి చిన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్‌అధ్యక్షులు బూడిద మంగమ్మ, ఎం.పి.డి.ఓ సరోజినిదేవి, ఎం.ఈ.ఓ నాగయ్య , EO(PR&RD) కోటేశ్వరరావు ,మాచర్ల మండలం లోని అన్ని శాఖల అధికారులు సర్పంచ్ వెంకట్రావమ్మా వెంకటేశ్వరరెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అచ్చం నాయుడు గారిని కలిసిన మద్దిరాల గంగాధర్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశ పార్టీ కార్యాలయం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజరపు అచ్చం నాయుడు ని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా అచ్చం నాయుడు గారు గంగాధర్ తో మాట్లాడుతూ వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం అవలంబిస్తున్న నాయి బ్రాహ్మణ సామాజిక వర్గ ప్రజా వ్యతిరేక విధానాలనే రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాల్లో తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నాయి బ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమం ఏ విధంగా జరిగింది. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు అభివృద్ధి సంక్షేమం ఏ విధంగా కట్టుబడిందో సామాజిక వర్గ ప్రజలకు తెలియజేసి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని గంగాధర్ తో మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సమితి నాయకులు నాదెండ్ల వెంకటేశ్వరరావు అద్దంకి రవి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం




మాచవరం,మేజర్‌న్యూస్: మాచవరం మండలం వేమవరం గ్రామం నందు గ్రామ ఇంచార్జ్ లు, సచివాలయం కన్వినర్లు, సర్పంచ్ లు, మరియు ఎంపీటీసీలు, నాయుకులతో కలసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గారు. వాలంటరీలు గడపగడపకు తిరిగి ప్రజల సంక్షేమ పథకాల గురించి తెలియపరిచారు ఈ కార్యక్రమానికి వైసీపీ సీనియర్ నాయకులు వాలంటరీలు మరియు పంచాయతి సెక్రటరీసు సచివాలయం సిబ్బందులు పాల్గొన్నారు.



## ఎస్ ఏ ఎస్ కామేశ్వర రావు కు విద్యుత్ శాఖ నివాళులు

దాచేపల్లి,మేజర్‌న్యూస్:క్రీ!శే!ఎస్ ఏ ఎస్ కామేశ్వ రరావు 50 వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం మాచర్ల డివిజన్ దాచేపల్లి సబ్ డివిజన్ విద్యుత్ శాఖఆఫీసు నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.ఓ. పి. సందీప్ కుమార్ , డీ.ఇ.ఇ.శ్రీ టీ వీరేశ్వర రావు ఏఈ లు డి.నాగేశ్వరరావు భగవాన్ నాయక్ జే ఏ ఓ ఆశీర్వాదం , పరమేశ్వర రావు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు . ఈ సందర్భంగా వృద్ధాశ్రమం లో వృద్దులకు అన్నదానం పండ్లు పంపిణీ చేశారు.

## డిసెంబర్ 2,3 తేదీల్లో ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ డేస్

**మొదటిపేజి తరువాయి**

ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలలోని 532 పోలింగ్ బూత్ ల్లో శని, ఆదివారాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో భాగంగా బిఎల్ఓలు ఓటర్ల జాబితా, వివిధ ఫారాలతో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటు కల్గిన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ ఓటు ఉన్నది, లేనిదీ స్వయంగా పరిశీలించుకోవాలని, ఓటర్ కార్డ్ లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే సంబందిత బిఎల్ఓకి నిబందనల మేరకు తగిన ఆధారాలతో దరఖాస్తు పూర్తిచేసి అందించాలని పేర్కొన్నారు. క్యాంప్ ల్లో ప్రజల నుండి నూతన ఓటు కై దరఖాస్తులు, ఓటర్ కార్డ్ లో చిరునామా, పేరు, పుట్టిన తేది తదితర మార్పుల కై అర్జీలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జనవరి 5 న ఓటర్ల తుది జాబితా విడుదలకు ఎన్నికల సంఘం గడవు ప్రకటించినందున, ఓటర్ల జాబితా ముసాయిదా సవరణకు ఇదే ఆఖరి అవకాశం కనుక నగరంలో 18 ఏళ్లు నిండి ఓటు అర్హత కల్గిన యువత స్వచ్ఛందంగా ఓటు కోసం ఫారం-6 ని పూర్తి చేసి ఓటు హక్కుని పొందాలని కోరారు. ఇప్పటికే నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఓటర్ల హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఓటుకి సంబందించిన సమాచారం కోసం 0863-2345104, 2345105 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## చంద్రబాబు ముందస్తు బెయిల్ పై హైకోర్టు కీలక

**మొదటిపేజి తరువాయి**

వాయిదా వేసింది. ఇక, ఇటు సీఐడీ నమోదు చేసిన ఇతర కేసుల్లో చంద్రబాబు హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసారు. దీని పైన విచారించిన హై కోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పైన హైకోర్టులో విచారణ జరిగింది. ఇప్పటికే 470 పేజీలతో కూడిన అడిషనల్ అఫిడవిట్‌ను సీఐడీ అధికారులు దాఖలు చేశారు. బెయిల్ ఇవ్వొద్దని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయని అడిషనల్ అఫిడవిట్‌లో సీఐడీ పేర్కొంది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో దాఖలు చేసిన పిటిషన్లపై నేడు తన వాదనలను సీఐడీ అధికారులు కోరారు. దీంతో, ఈ కేసు విచారణను డిసెంబర్ 1వ తేదీకి వాయిదా వేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణలో భావోద్వేగాలను రెచ్చగొట్టడానికే హై డ్రామా

**మొదటిపేజి తరువాయి**

నాగార్జున్ సాగర్ డ్యాం పై హై డ్రామా అని ఆయన తెలియజేశారు.లోని చీకటి మిత్రుడిని గెలిపించుకోవడానికి , అక్కడి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి తన చీకటి మిత్రుడికి ఓట్లు వేసే విధంగా చేసిన ప్రయత్నంలో భాగమే ఈ డ్రామా యరపతినేని వ్యాఖ్యానించారు. 4 నెలలుగా మనకు రావాల్సిన కృష్ణ జలాల్లో కుడి కాలువ ద్వారా రావాల్సిన నీళ్లు కూడా రాకపోతే కనీసం కృష్ణ ట్రిబ్యునల్ లో గానీ, కేంద్ర ప్రభుత్వం వద్ద కూడా ప్రస్తావించలేదన్నారు.తెలంగాణా ప్రభుత్వం వద్ద గానీ, నీళ్లు రైతాంగానికి ఇవ్వటానికి ఎలాంటి ప్రతిపాదనలు చెయ్యకుండా పంటలన్నీ ఎండిపోతున్నా గానీ, ఎడమ కాలువ నుండి తెలంగాణా వాళ్లు నీళ్లు తీసుకుంటున్నా, కుడి కాలువ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు నీళ్లు తీసుకోని రైతాంగానికి ఇవ్వలేకపోయిందో ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఈరోజు ఏదో ఆకస్మాత్తుగా గుర్తొచ్చినట్లు తెలంగాణా ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఈ హైడ్రామా ఆడటం జరిగింది. గతంలో విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో కోడి కత్తి డ్రామా, బాబాయిని గొడ్డలిపోటుతోని చంపి గుండెపోటని చిత్రీకరించడం, వీళ్ళకి డ్రామాలాడటం అలవాటై పోయిందన్నారు. తెలంగాణలో సొంత ఆస్తులను కాపాడుకోవడానికి ఈ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కి రావాల్సిన పదివేల కోట్ల విలువైన ఆస్తుల్ని తెలంగాణా ప్రభుత్వానికి వదిలేశారన్నారు. 5000 కోట్ల ఎలక్ట్రిసిటీ బిల్లులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రావాల్సి ఉంటే వాటినీ వదిలేయటం, కృష్ణ ట్రిబ్యునల్ లో మనకు రావాల్సిన నీటి పంపిణీ విషయంలో ఎక్కడా కూడా సరిగా వ్యవహరించలేకపోవడం, లీగల్‌గా కూడా స్పందించలేకపోవడం విచారకరమన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను కూడా తాకట్టు పెడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ని నిర్వీర్యం చేసే పరిస్థితికి వచ్చా రన్నారు.రివర్స్ టెండరింగ్ పేరుతో ఎక్కడ కూడా ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చెయ్యలేదు. ముఖ్యంగా పోలవరాన్ని తెలుగుదేశం హయాంలో చేసిన పనులు తప్పితే ఎక్కడా కూడా పనులు చెయ్యలేదు. ఇదీ రాష్ట్ర ప్రజానీకం అందరూ కూడా ఆలోచించుకోవాలి. తప్పుడు కేసులు పెట్టడం, ప్రత్యర్థి పార్టీలపై అక్రమ నిర్బంధాలు చెయ్యడం, ఏకంగా పోలీస్ వ్యవస్థని గుప్పెట్లో పెట్టుకుని ఈరోజు తెలంగాణ ప్రయోజనాల్ని చీకటి మిత్రుడు కోసం పోలీసుల్ని అడ్డగోలుగా ఉపయోగించుకోవడం దుర్మార్గమైన విషయం. రైతుల ప్రయోజనాల్ని నిర్వీర్యం చేశారు. పంటలు ఎండిపోతున్నా లేకపోతే అధిక వర్షాలకి పంట నష్టపోయినా కనీసం వ్యవసాయ శాఖ గానీ, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ గానీ, వ్యవసాయ మంత్రి గానీ, స్థానిక ఎమ్మెల్యేలు గానీ, ఎంపీలు గానీ ఎక్కడా కూడా రైతుల్ని పరామర్శించిన దాఖలాలు లేవు.వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకుని సంక్షేమ కార్యక్రమాలన్నీ నిర్వీర్యం చేసి ఈరోజు ఆంధ్రప్రదేశ్ పై 30 లక్షల కోట్లు అప్పులు తెచ్చి అధోగతిపాలు చేసిన ఈ ముఖ్యమంత్రిని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి మరలా "తెలుగుదేశం - జనసేన" ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించా అన్నారు. నిర్వీర్యం అయిన వ్యవస్థల్ని, నిర్వీర్యం అయిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని మరలా కాపాడుకునే దాంట్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే సాధ్యమన్న సంగతిని కూడా ప్రజలు గమనించాలన్నారు. నాటకాలు ఏ విధంగా ఇద్దరు చీకటి మిత్రులు నాటకాలు ఆడుతున్నారో ఆ నాటకాలన్నింటినీ కూడా ప్రజలందరూ గుర్తించాలని ఎరపతినేని విజ్ఞప్తి చేశారు

# కలెక్టర్ ఆదేశాలు.. బేఖాతర్..!

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలో ప్రభుత్వ అధికారుల వింత వైఖరి పై ప్రజలు పెదవి విరుస్తున్నారు. కోడి వ్యర్థాలతో చేపల సాగును అడ్డుకోవాలని సామాజిక , పర్యావరణ వేత్తలు గగ్గోలు పెడుతున్నారు. కోడి వ్యర్థాలతో చేపల సాగును ,కోడి వ్యర్థాల రవాణాను నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో - 56 ను అమలు చేయాలని అధికారులకు ప్రజలు మొర పెట్టుకుంటున్నారు. అయినా కోడి వ్యర్థాల పై జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు.కోడి వ్యర్థాలతో చేపల సాగును , కోడి వ్యర్థాల రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గుంటూరు మున్సిపల్ కమిషనర్ , జిల్లా ఎస్పీ ,మత్స్య ,వైద్య ,రవాణా ,రెవెన్యూ శాఖల అధికారులకు రెండు దఫాలుగా లేఖలు రాశారు. అయినా కోడి వ్యర్థాల పై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలు శూన్యం.

**వ్యర్థాల నిర్వహణలో మున్సిపల్ శాఖ విఫలం**

జిల్లాలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ( జీ ఎం సి ) , మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం టి ఎం సి) , తెనాలి , పొన్నూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా కార్పొరేషన్లు , మున్సిపాలిటీల పరిధిలో నిత్యం తయారయ్యే వ్యర్థాలను సమర్ధవంతంగా నిర్వహణ చేయాల్సిన బాధ్యత ఆయా కమిషనర్ల పై వుంటుంది. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగమైన స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ర్యాంకులు సాధించిన నగర ,పురపాలికలకు వివిధ విభాగాల్లో బహుమతులతో పాటు , నగదు ప్రోత్సాహకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. స్వచ్ఛ వాయు సర్వేక్షన్ లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో మూడోవ ర్యాకు సాధించింది కూడా.

స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ఫలితాలు , ర్యాంకుల పట్టికలో ముందు వరసలో నిలవాలి అంటే ఆయా కార్పొరేషన్లు , మున్సిపాలిటీలు ముఖ్యంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ( ఘన వ్యర్థాల నిర్వహణ ) సమర్ధవంతంగా నిర్వహించాల్సి వుంటుంది. ఈ వ్యర్థాల నిర్వహణకు నిత్యం శాస్త్రీయ పరిశోధనలు , అధ్యయనాలు చేస్తుండాలి. ఇప్పటికే పొడి చెత్త నుండి విద్యుత్ , తడి చెత్త నుండి వర్మీ కంపోస్టు వంటివి ఉత్పత్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న స్వచ్ఛ సంకల్పం , క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్ ) వంటి కార్యక్రమాలతో వ్యర్థాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తోంది. కాగా .. ప్రజల ప్రాణాలను , పర్యావరణాన్ని హరిస్తున్న కోడి వ్యర్థాల నిర్వాహణలో ఆయా మున్సిపాలిటీలు , కార్పొరేషన్ లు పూర్తిగా విఫలం అయ్యాయని చెప్పొచ్చు.

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ను సమర్ధవంతంగా అమలు చేసేందుకు యూనిడో ప్రతినిధుల ఆహ్వానం మేరకు గుంటూరు నగర కమీషనర్ కీర్తి చేకూరి స్వీడన్ ,ఆస్ట్రేలియా దేశాల్లో పర్యటించారు. వ్యర్థాల నిర్వహణలో ఆయా దేశాలు అవలంభిస్తున్న శాస్త్రీయ విధానాలు , ఆధునిక పద్ధతుల పై అధ్యయనం చేశారు. కాగా , సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ లో భాగమైన చికెన్ వేస్టు నిర్వహణ చేసేందుకు ఇప్పటికే అందుబాటులో వున్న అనేక శాస్త్రీయ విధానాలను అమలులోకి తేవాల్సిన అవసరం వుంది. కోడి వ్యర్థాలను సమర్ధవంతంగా నిర్వహణ చేపట్టి పర్యావరణాన్ని ,ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆయా పుర , నగర పాలక కమిషనర్ల పై ఉంది.

**తప్పుడు సమాచారం ఇచ్చిన ఎం హెచ్ ఓ**

గుంటూరు నగరానికి చెందిన న్యాయవాది , సామాజిక ,పర్యావరణ వేత్త ఎం. వెంకటేశ్వర్లు సమాచార హక్కు చట్టం -2005 ద్వారా గుంటూరు నగరంలో చికెన్ స్టాల్స్ నుండి నిత్యం లభ్యమవుతున్న కోడి వ్యర్థాల నిర్వహణ ఏవిధంగా చేస్తున్నారో సమాచారం తెలపాల్సిందిగా గుంటూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కు లేఖ రాశారు. దీనితోపాటు కోడి వ్యర్థాల నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టని కారణంగా ,



ప్రజారోగ్యానికి హాని కలిగినందుకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పై కేసు నమోదు చేసేందుకు లీగల్ నోటీసు జారీచేశారు.

ఈ నోటీసులకు సమాధానంగా గుంటూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ స్పందిస్తూ గుంటూరు నగరంలో కోడి వ్యర్థాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని , నలుగురు శానిటరీ సూపర్ వైజర్ల పర్యవేక్షణలో 57 వార్డుల్లో సుమారు 700 చికెన్ స్టాల్స్ నుండి నిత్యం కోడి వ్యర్థాలను మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన వాహనాల ద్వారా సేకరించి నాయుడు పేటలోని వేస్టు టు ఎనర్జీ ప్లాంటుకు తరలిస్తున్నట్లు సదరు ఎం. వెంకటేశ్వర్లుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.ఆ లేఖలో గుంటూరు ఎం హెచ్ ఓ పేర్కొన్న అంశాలను , నాయుడు పేటలోని వేస్టు టు ఎనర్జీ ప్లాంటును , నగరంలో కోడి వ్యర్థాల నిర్వహణ తీరును స్వయంగా సదరు ఎం. వెంకటేశ్వర్లు పరిశీలించారు. కాగా , కోడి వ్యర్థాల నిర్వహణ పై గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కు కనీస అవగాహన లేదని , కోడి వ్యర్థాలను కొందరు మాఫియాగా తయారయ్యి చేపల చెరువులకు తరలిస్తున్నట్లు తెలుసుకున్నారు. అంతేకాకుండా వేస్టు టు ఎనర్జీ ప్లాంటుకు కోడి వ్యర్థాలను తరలిస్తున్నట్లు ఎం హెచ్ ఓ పేర్కొన్నది పూర్తిగా అవాస్తవం అని సమాచార హక్కు చట్టం కింద పూర్తిగా తప్పుడు సమాచారం ఇచ్చారని సదరు ఎం హెచ్ ఓ , జి ఎం సి అధికారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హై కోర్టును ఆశ్రయిస్తున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.



కొంతమంది ముఠాగా ఏర్పడి గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చికెన్ స్టాల్స్ నుండి కోడి వ్యర్థాల ( చికెన్ వేస్టు )ను సేకరిస్తున్నారు. సేకరించిన చికెన్ వేస్టును గుంటూరు జిల్లాలోని చేపల చెరువులకు మేతగా వేస్తున్నారు.తద్వారా లక్షలాది రూపాయలు అక్రమార్జన చేస్తున్నారు. ఇటువంటి చేపలు తిన్న ప్రజలు అనారోగ్యంతో పాటు పర్యావరణం కలుషితమౌతుంది.చికెన్ వేస్టును నిషేధిస్తూ జీ వో- 56 ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీవో ను అమలు చేయాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ , మున్సిపల్ కమిషనర్,జిల్లా కలెక్టర్ తదితర శాఖల అధికారులకు ఆర్టీఐ ద్వారా తెలియపరిచాం. చికెన్ వేస్టును మున్సిపల్ కార్పోరేషన్ అధికారులే సేకరించి నాయుడు పేట లో వేస్టు టు ఎనర్జీ ప్లాంటుకు తరలిస్తున్నట్లు ఎం హెచ్ ఓ తప్పుడు సమాచారం ఇచ్చారు. ఎం హెచ్ ఓ కు లీగల్ నోటీసులు జారీ చేశాను. కలెక్టర్ కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని రెండు సార్లు లేఖలు పంపారు. అయిన చికెన్ మాఫియా నుండి భారీగా ముడుపులకు అలవాటు పడిన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చికెన్ మాఫియా , మున్సిపల్ అధికారులు కుమ్మక్కై ఈ తంతు కొనసాగిస్తున్నారు.జిల్లా అధికారుల పై తగు చర్యల కోసం హై కోర్టులో వ్యాజ్యాలను దాఖలు చేస్తున్నాను.

- ఎం. వెంకటేశ్వర్లు , ఎఎస్పీ (రిటైర్డ్) అడ్వకేట్ , ఏపీ హైకోర్టు

## రాజకీయం కోసమా..!

**మొదటిపేజి తరువాయి**

తాగునీటి కోసం నాగార్జునసాగర్ ను పావుగా వినియోగించుకుంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తీవ్ర వర్షాభావంతో ఇప్పటికే పంటలు ఎండిపోయే దుస్థితికి వచ్చిన నేపథ్యంలో సాగునీటి కోసం రైతులు పరితపిస్తున్నారు. వర్షాభావం కారణంగా ప్రాజెక్టులన్ని అడుగంటుకున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వాలు కృష్ణ ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తూనే ఉన్నాయి. జోగి జోగి రాసుకుంటే బూడిద రాలిందన్నట్టు .. సాగు తాగునీటి కోసం ఆంధ్ర తెలంగాణ కొట్టుకుంటే మధ్యలో వచ్చి కేంద్రం జోక్యం చేసుకుంది. నీటి కోసం మీరెవరు కొట్టుకోవడం అది మా పరిధిలో ఉందంటూ ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇక నీరు కావాలన్నా ట్రిబ్యునల్ ఆశ్రయించాల్సిందే. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం తెలంగాణ విడిపోయేటప్పుడు నీటి వాటాలను పంపిణీ చేశారు 64: 36 చొప్పున నీటి కేటాయింపులు జరిగిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. 50 :50 ఇవ్వాల్సిందే అంటూ పట్టు పట్టింది. దీనికి ఆంధ్రప్రదేశ్ వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ఎగువనున్న కర్ణాటక అంత బాట మేము ఇవ్వలేము 70 శాతం మాదేనంటూ కర్ణాటక ముందుకు వచ్చింది. చేయాలో పాలుపోని పరిస్థితుల్లో ఉన్న కృష్ణ ట్రిబ్యునల్ అనేకమార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల జరిగిన సమావేశంలో కూడా ప్రస్తుతం కొనసాగుతుందని తేల్చి చెప్పింది. దీంతో సాగునీటి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. రెండు మూడు నెలల నుంచి సాగునీటి కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు వెలవెలలాడుతున్నారు. ప్రభుత్వాన్ని అభ్యర్థించిన కృష్ణ ట్రిబ్యునల్ ను ప్రభుత్వం అడుగుతూనే ఉంది. రెండు మూడు రోజుల క్రితం రైతుల కోరిక మేరకు తాగునీటి అవసరాల నిమిత్తం త్వరలో 2000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలియజేశారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి సాగర్ డ్యాం దగ్గరకు ఏపీ పోలీసులు ఎందుకు వెళ్లాల్సి వచ్చింది. ఇక్కడ ఉన్న సీసీ కెమెరాలు ఎందుకు తొలగించాల్సి వచ్చింది. నీరు విడుదల చేశారు కదా అప్పుడు లేని ప్రయత్నాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయి అన్న ప్రశ్న ఉదయిస్తోంది. అర్ధరాత్రి కేంద్ర బలగాలు అక్కడ ఉన్నప్పటికీ మన పోలీసు వెళ్లి వారితో గర్షణ ఎందుకు పడాలి.. ఇదంతా కావాలనే రాజకీయం చేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. తెలంగాణ ప్రజల భావోద్యోగ రెచ్చగొట్టడానికి ఇలాంటి చర్యలు చేపట్టారని ప్రభుత్వం పై విమర్శలు దాడీ పెంచారు. ఇదిలా ఉండగా, ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటున్న క్రమంలో క్రమంలో పెదవుల నుంచి కూడా తెలంగాణ పోలీసులు వచ్చారు. భారీ భారీగా కేడ్లను ఏర్పాటు చేశారు. ఆంధ్ర తెలంగాణ పోలీసుల మధ్య ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా అధికారులు తగు చర్యలు చేపట్టారు.

**కుడికాలువకు 2. వేల క్యూసెక్కుల నీరు విడుదల:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై అర్ధరాత్రి చోటు చేసుకున్న హై డ్రామా ఒక ఎత్తు అయితే, ఉదయం 10 గంటల సమయంలో మరదల శాఖ అధికారులు కుడికాలువకు 2000 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. గతంలో కూడా ఇలాగే జరిగింది.కానీ హైడ్రామా ఎందుకు చేశారో అర్థం కావడం లేదనీ ప్రతి ఒక్కరు తలలు పీక్కుంటున్నారు.

## పట్టణ ప్రజలకు కనీససౌకర్యాలు కల్పించండి

**మొదటిపేజి తరువాయి**

పార్టీ మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువ మోర్చా అధ్యక్షులు మైలా హరికృష్ణ మాట్లాడుతు పట్టణంలోని ప్రజలు ఎదురు ఉంటున్న ప్రధాన సమస్యలైన దోమల బెడద ,కుక్కలను నియంత్రణ , మంచినీటి పంపులైన్ల లీకులు అరికట్టాలని వ్యర్థాలతో మురుగు కాల్వలలో నీరుపారక మురుగు నీరు నిల్వతో పెరిగే దోమలసంఖ్య అరికట్టాలన్నారు. బిజెపి నెల్లూరు జిల్లా ఇంఛార్జి గాజుల వెంకయ్య నాయుడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమ మహేశ్వరావు, జిల్లా కార్యదర్శి ప్రశాంతి, పార్టీ నాయకులు మద్దెల కృష్ణ కాంత్, తమిరిస అనంత చార్యులు, అడపా సంపత్ , విజయ భాస్కర్ రెడ్డి, శిఖ రవీంద్ర, బిట్ర కనక దుర్గ, సింగం రాజు కనక దుర్గ, గాన కళావతి , యువమోర్చా నాయకులు రమిసెట్టీ గోపి, రచూరి ఫణి, చంద్ర , రాఘవ, శ్రీనాథ్, గోపి పాల్గొన్నారు.

## సాగర్ డ్యామ్ వద్ద భారీగా ఇరు రాష్ట్రాల పోలీసులు.. మరోసారి ఉద్రిక్తత



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: నాగార్జున సాగర్ కుడి కాల్వ వద్ద మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. డ్యామ్ వద్దకు తెలంగాణ పోలీసులు భారీగా చేరుకున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన పోలీసుల అక్కడే మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రాజెక్టు 26 గేట్లలో సగ భాగమైన 13వ గేట్ వరకు తమ పరిధిలోకి వస్తుందని ఏపీ పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు సుమారు 500 మంది పోలీసు సిబ్బందితో బుధవారం అర్ధరాత్రి సాగర్ ప్రాజెక్టు వద్దకు వచ్చారు. అడ్డుకున్న డ్యామ్ ఎస్పీఎఫ్ సిబ్బందిపై దాడి చేసి మొబైల్ ఫోన్లు, డ్యామ్ భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. అనంతరం 13వ గేట్ వద్దకు చేరుకొని ముళ్ల కంచెను ఏర్పాటు చేసి డ్యామ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి డ్యామ్‌పైకి చేరుకొని ఏపీ పోలీసులతో మాట్లాడారు. డ్యామ్‌కు సంబంధించి నిర్వహణ విషయం నీటి పారుదలకు సంబంధించినదని, ముళ్ల కంచెను తీసేయాలని ఏపీ పోలీసులకు సూచించారు. స్పందించకపోవడంతో తన సిబ్బందితో ఆయన వెనుదిరిగి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర విభజనలో భాగంగా నాగార్జున సాగర్ నిర్వహణను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది. ఇప్పటి వరకు నీటి విడుదల, భద్రతా విషయంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంది.

## 20వ వార్డులో "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ



వినుకొండ మేజర్‌న్యూస్: "బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ప్రవేశపెట్టిన పథకాలను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు గురువారం 20వ వార్డులో ఇంటింటికి తిరిగి మెనీ మేనిఫెస్టో కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు జాని మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ ఏపీ ని ఐపి పెట్టే విధంగా చేశారని , ఏపీ ని వదిలి పక్క రాష్ట్రాలకు ప్రజలు వలస జీవులుగా పారిపోతున్నారని, ప్రజల జీవన ప్రమాణం తగ్గిపోయి వడ్డీలకు అప్పులు తెచ్చుకొని బ్రతుకులు భారంగా గడుపుతున్నారని అన్నారు. వైసిపి నాయకులు ఆస్తులు పెరుగుతున్నాయి కానీ సామాన్యుడి కడుపునిండటం లేదని ఎద్దేవా చేశారు. ఒక ఇంట్లో ఎంతమంది చిన్నారులు చదువుకుంటే అంతమందికి ఒక్కొక్కరికి అమ్మ ఒడి క్రింద 15000 అంటూ ప్రగల్బాలు పలికి ఇంట్లో ఒక్కరికే పరిమితం చేసి, మరలా అందులో 2000 రూపాయలు పంగనామాలు పెట్టారన్నారు. 3000 రూపాయల పెన్షన్ అన్నారు ఏ ఒక్కరికైనా 3000 వచ్చాయా అని నిలదీశారు. ఇక 3 నెలలు ఆగితే ప్రజలే పంగనామాలు పెడతారని అన్నారు. ఈ కార్యక్రమానికి యూనిట్ ఇన్చార్జి యువ నాయకుడు షేక్. జానీ, 20 వార్డు ప్రెసిడెంట్ ముప్పూరి రాములు, బూత్ కన్వీనర్ బొంకురి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన జీ.వి



వినుకొండ మేజర్ న్యూస్: డబల్ ఎంట్రీ ఓట్లు తొలగించాలని టిడిపి ఆధారాలతో సహా బి.ఎల్.వో లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, వినుకొండ నియోజకవర్గ ఓటర్ జాబితా లో అవకతవకలపై చర్యలు తీసుకోవా లని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటినీ కలిసి ఫిర్యాదు చేశారు. వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమానికి గురువారం వినుకొండకు వచ్చిన పల్నాడు జిల్లా కలెక్టర్‌ను స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జి.వి ఆంజనేయులు, టిడిపి నాయకులు కలిసి ఓటరు జాబితాలో అవకతవకలపై ఫిర్యాదు చేశారు. షేక్ మౌలాలి, ఫరీజా భార్యాభర్తల ఓట్లు బూత్ నెంబర్-34,207,194 మూడు బూతుల్లో ఓట్లు ఉన్నాయని, అలాగే దేవెళ్ల రాము, పిచ్చమ్మ భార్య భర్తల ఓట్లు బూత్ నెంబర్ -274,205, బూతుల్లో ఉన్నాయని, 255,245,46 బూతుల్లో కుందేలు నరసింహకు ఓట్లు ఉన్నాయని ఇలా సుమారు 100 ఓట్లకు పైగా డబుల్ ఎంట్రీలు ఉన్నట్లు ఆధారాలతో ఓటర్ జాబితాను కలెక్టర్ ముందు ఉంచి సాక్షాదారాలతో జీ.వి ఆంజనేయులు వివరించారు. జాబితాని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డబల్ ఎంట్రీలు తీసివేయమని దరఖాస్తు చేసిన ఎందుకు తొలగించలేదని ప్రశ్నిస్తూ ఎందుకు కారకులైన బిఎల్ఓ లకు సోకాస్ నోటీసులు ఇవ్వాలని ఎన్నికల అధికారి శ్రీరాములు రెడ్డిని ఆదేశించారు. ఓట్ల జాబితాలో ఇలా డబల్ ఎంట్రీలు, దొంగ ఓట్లు, అవకతవకలు ఉంటే ఆధారాలతో ఎక్సెల్ ఫార్మేట్లో ఇవ్వాలని జీవి ఆంజనేయులు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. తప్పనిసరిగా ఆధారాలతో మీకు సమర్పిస్తామని టిడిపి నాయకులు వివరించారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు లోనై బిఎల్వోలు, ఎన్నికల అధికారులు టిడిపి సానుభూతిపరుల ఓట్లను ఇష్టానుసారంగా తొలగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు వేళల్లో తొలగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. ఓటమి భయంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దొంగ ఓట్లు చేర్చుకొని లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.వైసిపి నాయకులు ఇస్తున్న ఫారం-7 దరఖాస్తులపై విచారణ లేకుండానే బిఎల్వోలు ఓట్లు తొలగించేందుకు, మరోవైపు దొంగ ఓట్లు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారని వివరించారు.దొంగ ఓట్లు తొలగించాలని టిడిపి నాయకులు బిఎల్ వరకు ఆధారాలతో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. టిడిపి సానుభూతిపరుల ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వైకాపా నాయకులు, ఫారం -7 దరఖాస్తు చేస్తున్నారని విమర్శించారు. ఓటర్ జాబితాలో జరుగుతున్న అవకతవకలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే న్యాయ పోరాటం చేస్తామని జీ.వి ఆంజనేయులు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో. టిడిపి నాయకులు ముంద్రు సుబ్బారావు, మీసాల మురళీ కృష్ణ యాదవ్, సొమ్పల్లి బ్రహ్మయ్య,బత్తుల గోవిందరాజులు,అజీజ్,యువత అనీల్,ప్రశాంత్,పలువురు టీడీపీ నాయకులు వున్నారు.

# యువగళం ప్రభంజనంతో తాడేపల్లి ప్యాలెస్‌లో బీటలు: ప్రత్తిపాటి




నాదెండ్ల, మేజర్ న్యూస్: తెదేపా ప్రధాన కార్యదర్శి లోకేష్ అధ్వర్యంలో పునఃప్రారంభమైన యువగళం పాదయాత్ర ప్రభంజనంతో తాడేపల్లి ప్యాలెస్‌లో బీటలు వారుతున్నాయని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జన జాతరలా సాగుతున్న యువగళానికి అన్నివర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, వారి కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ లోకేష్ ముందుకు సాగిపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అంతలా జనంతో మమేకం అవుతూ లోకేష్ వేస్తున్న ప్రతి అడుగు జగన్ గుండెల్లో గుబులు పుట్టిస్తోందన్నారు. యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై కాకినాడలోని తెలుగుదేశం కార్యాలయంలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ముఖ్య నేతలతో జోన్-2 ఇన్‌ఛార్జిగా గురువారం ప్రత్తిపాటి పుల్లారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. యాత్ర సాగే నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమం అద్భుతంగా సాగేలా ఏర్పాట్లు చేయాలని వారందరికీ సూచించారు. లోకేశ్ పాదయాత్ర శుక్రవారం ఉదయంకి కాకినాడ నగర పరిధి బాలయోగి సెంటర్‌కు చేరుకోనుంది. ఆ సందర్భంగా పాదయాత్రలో తెదేపా, జనసేన శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేశ్ కాకినాడలో మధ్యాహ్న భోజన విరామం, రాత్రి బస చేయనున్న ప్రాంతాలను తెదేపా నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి జగన్ ప్రభుత్వ తీరుపైనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చేతుల్లో అవకాశం ఉన్నప్పుడు కృష్ణా, గోదావరి జలాల్ని సద్వినియోగం చేసుకోని జగన్ రెడ్డి ఇప్పుడు నాగార్జున సాగర్ వద్ద పోలీసుల మోహరింపుతో కొత్త నాటకాలకు తెరలేపారని ప్రత్తిపాటి విమర్శించారు. జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టుల్ని పూర్తిగా గాలికి వదిలేసిన కారణంగా రాష్ట్రానికి ఈ దుస్థితి తలెత్తిందని, రానున్న రోజుల్లో చుక్క నీటికి కూడా కటకటలాడాల్సిన దుస్థితి దాపురిస్తుందని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు.



## ఎస్ కేబీఆర్ కళాశాల అతిథి అధ్యాపకుడిపై విచారణ

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్ కేబీఆర్ డిగ్రీ కళాశాలలో కంప్యూ టర్ సైన్స్ అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న విజయ భాస్కర్ పై ఉన్నత విద్యా కమిషనర్ పోలా భాస్కర్ విచారణకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం గుంటూరు ఆర్జేడీ వీజే జోత్సకుమారి, ఒంగోలు ఉమెన్ కళాశాల ప్రిన్సిపాల్ డి.కల్యాణ్, వినుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస రావులు కళాశాలకు చేరుకొని విద్యార్థినీ విద్యార్థులను విచారించారు. కళాశాలలో బీకాం కంప్యూ టర్స్ మూడో సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గత అక్టోబరు 10వ తేదీన ఉన్నత విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్లో విజయ భాస్కర్ పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం కళాశాల చేరుకుని విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు ఇచ్చిన స్టేట్మెంట్ తీసుకున్నారు. విచారణ అధికారులను విలేకరులు కలవగా విచారణ రికార్డును ఉన్నతఅధికారులకు అందిస్తామని తెలియజేశారు.



## దాచేపల్లి మున్సిపల్ పరిధిలో రూ.2.30 కోట్లతో అభివృద్ధి పనులు

దాచేపల్లి ,మేజర్ న్యూస్: దాచేపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.2.30 కోట్లతో అభివృద్ధి పనులు చేయటానికి కౌన్సిల్ సమావేశం ఆమోదించింది. గురువారం దాచేపల్లి నగర పంచాయతీ చైర్మన్ కొప్పల సుబ్బమ్మ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఇవే కాకుండా నగర పంచాయతీ పరిధిలో అనేక సమస్యలపై కౌన్సిల్ చర్చించింది. ఈ సందర్భంగా గడప గడప కార్యక్రమంలో వచ్చిన వినతులను అనుసరించి ప్రభుత్వ మంజూరు చేసిన 230.00లక్షల నిధులతో పలు అభివృధి పనులు చేపట్టుటకు కౌన్సిల్ ఆమోదించింది. అదేవిధంగా జగనన్న కాలనీల యందు నూతనము ఏర్పాటు చేయబడుచున్న ఎంట్రన్స్ ఆర్చ్ లు ఏర్పాటు చేస్తారు. నాయుడుపేట జగనన్న లేఅవుట్ రోడ్డు ఆర్చ్ నకు "శ్రీ వైయస్.రాజశేఖర రెడ్డి రోడ్డు",గోగులపాడు రోడ్డు వద్ద జగనన్న కాలనీ రోడ్డు ఆర్చ్ నకు "శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి రోడ్డు", దుర్గా పబ్లిక్ స్కూల్ ఏరియా వద్ద గల జగనన్న కాలనీ రోడ్డు ఆర్చ్ నకు "శ్రీ జ్యోతిరావు ఫులే రోడ్డు" ,ఇరికేపల్లి జంగాల కాలనీ ఎదురు గల రోడ్డు ఆర్చ్ నకు శ్రీ గుఱ్ఱం జషూవా రావు రోడ్డు" గా ఎంట్రన్స్ ఆర్చ్ పేర్లు ఆమోదించారు. నడికుడి ఏరియా నందు శ్రీ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయుటకు పలువురు కౌన్సిలర్లు కోరారు.సమావేశమునకు వి.సత్యనారాయణ, మునిసిపల్ కమీషనరు ఇరువురు వైస్ చైర్ పర్సన్లు శ్రీమతి షేక్ మస్తాన్ బి, శ్రీమతి కె. అన్నపూర్ణమ్మ , అందరు కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొనియున్నారు.

# చేనుకు మేలు చేసే వేపగింజ తోటి కాడ కషాయాలను వాడాలి : రామకోటీశ్వరి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామంలో గురువారం డాక్టర్ వైయస్సార్ పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్బికే స్థాయి గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్పర్సన్ హరిబాబు హాజరయ్యారు. అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామ కోటేశ్వరి, స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకటరామయ్య రైతు సోదరులు, ఆర్ వి కే సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఈ ఖరీఫ్ కాలంలో నిర్వహించిన 14 తరగతుల్లోని ముఖ్యాంశాలను రైతులకు వివరంగా తెలియ చేశారు. వేపగింజ కషాయం తయారీ, తూటి కాడ కషాయం తయారీ వాటి ప్రయోజనాల గురించి వివరించి చెప్పారు. భాగస్వామ్య కార్యచరణ పరిశోధనలో భాగంగా వరి మొక్కలకు ఏ కారణం చేత అయినా కొంత డ్యామేజ్ జరిగిన శాకీయంగా పెరిగే దశలో అదనంగా ఎటువంటి ఎరువులు వేయాల్సిన అవసరం లేదని తెలియ చేశారు. ఐసీఎం క్షేత్రంలో పొలం బడిలో నిర్వహించే కార్యక్రమాల గురించి తెలిపారు. పొటాష్ వాడకం వలన కలిగే ప్రయోజనం గురించి తెలియజేశారు. రైతు వారి పద్ధతి కంటే ఐ సి ఎం ప్లాట్ పద్ధతి ప్రకారం గా యాజమాన్యం చేస్తే తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని రైతులకు సూచించారు.

# పొన్నూరులో శంకర ఐ విజన్ సెంటర్ ప్రారంభం



పొన్నూరు మేజర్ న్యూస్ : గ్రామీణ పేద ప్రజలకు అత్యాధునిక మెరుగైన వైద్యాన్ని అందించేందుకు పొన్నూరు ప్రాంతంలో శంకర ఐ హాస్పిటల్ వారు శంకర ఐ విజన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు రోటరీ3150 మాజీ గవర్నర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పొన్నూరులో ఏర్పాటు చేసిన శంకర ఐ విజన్ సెంటర్ ను గురువారం ఆయన ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వైద్యంలో దేశంలోని అత్యాధునిక పరికరా లతో నిరుపేదలకు సైతం అందుబాటులో అంది స్తున్న శంకర ఐ హాస్పిటల్ రానున్న కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అం దించే విధంగా ముందుకు సాగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఐ విజన్ సెంటర్ టెస్టింగ్ హాలును ప్రారంభించిన పొన్నూరు అర్బన్ సీఐ షేక్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ఎటువంటి ఫెయిల్యూర్ లేని శంకర ఐ హాస్పిటల్ పొన్నూరు లాంటి గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయటం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. శంకర ఐ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పొట్టి సుధాకర్ మాట్లాడుతూ మెరుగైన కంటి వైద్యాన్ని పేద ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇప్పటికే ఆరు ప్రాంతాలలో శంకర ఐ విజన్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రోటరీ క్లబ్ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఉచితంగా కంటి చికిత్సలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని సేవలు అందించే విధంగా శంకర ఐ హాస్పిటల్ పని చేస్తుందని ఆయన వ్యక్తం చేశారు. పొన్నూరు పరిసర ప్రాంత ప్రజలు పొన్నూరులో ఏర్పాటుచేసిన ఐ విజన్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర ఐ హాస్పిటల్ రోటరీ ఎథిక్ మెంబర్ అంకమ్మ చౌదరి , శంకర ఐ కమ్యూనిటీ సెంటర్ మేనేజర్ ఎల్ శ్రీనివాసరావు , చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రవిచంద్ర, యూనిట్ హెడ్లు ఎం మాధవి సిహెచ్ త్రిపుర శంకర్ ఐ హాస్పిటల్ సిబ్బంది, రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు ముఖ్య సభ్యులు పీ రవీంద్రనాథ్, ఎన్ మేఘనాథ్, జిఎంఎస్ గుప్తా, చౌదరి , గోగినేని రాధాకృష్ణ ,ఆంజనేయులు ,ఎండి జిలాని ,వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ రైతులకు కవులు అందించండి మేజర్ న్యూస్ : పులి చిన్న



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి లోని భూములు ఇచ్చిన దళిత రైతాంగానికి తక్షణ మే కవులు పరిహారాన్ని అందించాలని అమరావతి దళిత జేఏసీ నేత పులి చిన్న డిమాండ్ చేశారు గురువారం ఉద్దండరాయునిపాలెం గ్రామంలోని దీక్షా శిబిరంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భం గా పులిచిన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అమరావతి కోసం ఈ ప్రాంత రైతాంగం ఎన్నో త్యాగాలు చేశార న్నారు దళిత రైతాంగానికి పాలక ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం తలపెడు తుందని 4 ఏళ్లుగా కవులు అందించకుండా ఆర్థికం గా చితికి పోయే విధంగా ప్రభు త్వంలో నిర్ణయాలు తీసుకుంటుం దని ప్రభుత్వం పై విమర్శలు చేశారు రాజధాని అమరావతి కోసం 1444 రోజుల నుండి ధర్నాలు పోరాటాలు చేస్తున్నారు ఈ ప్రభుత్వం (వైఎస్ఆర్సీపీ) అధికారం కోసం మాయ మాటలు చెప్పి అధికారం రాగానే అమరావతి రైతులను రైతు కూలీలను మరి ముఖ్యంగా దళిత రైతులను అక్రమ అరెస్టులు, హత్య ప్రయత్నం చేస్తు న్నారు అని ఆరోపించారు గత నాలుగు సంవత్సరాల నుండి అసైన్ రైతులకు కౌలు చెల్లించటం లేదు.. ఇలాంటి ముఖ్యమంత్రి మనకి అవసరమా.....? పరిపాలన చేతకాని ముఖ్యమం త్రి వెంటనే రాజీనామా చేయాలని పులి చిన్నా డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వం అధకారంలోకి వచ్చిన నుండి ఎన్నో దళిత ప్రాణాలు బీసీలు ప్రాణాలు అలాగే అమరావతి రైతులు ప్రాణాలు పొట్టను పెట్టుకున్నారు. ఇంకెన్ని ప్రాణాలు తీసుకుంటావు జగన్ మోహన్ రెడ్డి అని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు రైతు కూలీలు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల రథసారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ... కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: సంక్షేమ పథకాల రథసా రథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు నియోజవర్గ కేంద్రమైన తాడికొండ సచివాలయం మూడులో గురువారం వై నీడ్ ఏపీజగన్ కార్యక్రమం జరి గింది ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సురేష్ కుమార్ మాట్లాడారు పాదయాత్ర సంద ర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేయడం జరిగిందన్నారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మత పార్టీ బేధాలు లేకుండా అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు జరగని సంక్షేమ పథకాలు ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లో కొనసాగుతున్నాయని కొనియాడారు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏనాడు అయినా పేదల గురించి పట్టించుకున్నా దని నిలదీశారు ఎన్నికల సమీపిస్తున్న వేళ మీకు అది చేస్తాం ఇది చేస్తామని బూటకపు మాటలు చెప్పే నాయకులు మీ ముందుకు వస్తున్నారని వారి మాటలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు గ్రామ వాలం టీర్లకు బెజ్జం సాయిప్రసాద్ దుప్ప ట్లను పంపిణీ చేశారు కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు బివెంకటేశ్వర్ రెడ్డి జె సి ఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు సర్పంచి తోకల సరోజిని నరసింహారావు ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకట రెడ్డి దూళిపాళ్ల నాగేశ్వరరావు ఎంపీడీవో అత్తోట దీప్తి ఈ ఓ ఆర్ డి వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు

# శక్తి ఉమెన్ ఐకాన్ అవార్డు లోగో ఆవిష్కరణ



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో స్థానిక హోటల్ నందు శక్తి ఉమెన్ ఐకాన్ మరియు ఎన్ ఆర్ మీడియా సంయుక్త ఆధ్వర్యంలో శక్తి ఉమెన్ ఐకాన్ అవార్డ్స్ లోగో ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ప్రతి విభాగంలో 9 అవార్డులు ఉంటాయని, రాజకీయం, వైద్యరంగం,విద్యారంగం,పోలీస్ శాఖ, సోషల్ అడ్మినిస్ట్రేషన్,మీడియా రంగం,సినిమా రంగం,మహిళ పారిశ్రామిక రంగం, క్రీడారంగం ఈ తొమ్మిది రంగాల్లో ఒక్కొక్క విభాగానికి తొమ్మిది అవార్డులను అత్యుత్తమ ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేసి అవార్డు ప్రధానం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం మార్చి 1తేదీన అత్యంత వైభవంగా జరుగుతుంది.కేంద్ర స్థాయి నుండి రాజకీయ నాయకులు , సినీ పరిశ్రమకుల నడుమ ఈ అవార్డు ప్రదానోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేమర్ షేక్.సజీలా, ఎండి.సరయానా, జీఎన్ రవిచంద్ర, సీఈఓ డి. శ్రీనాథ్, ఎన్ ఆర్ మీడియా చైర్మన్ జీ రమేష్ యాదవ్, పి. దుర్గా భవాని, జీ. లత , టీ విజయ దుర్గా ప్రసాద్, జీ సాయి కుమార్, టీ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య తపోవన్ లో ఏకల్ అభియాన్ శిక్షణ శిబిరం



తాడేపల్లి మేజర్ న్యూస్ : ఏకల్ అభియాన్ విజయవాడ బాగ్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని 90 గ్రామాలలో ఈనెల 28 నుండి 30 వ తేదీల వరకు టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు విజయవాడ భాగ్ ఇన్చార్జ్ మాలతి ఆధ్వర్యంలో నులకపేట శ్రీమాతా శివ చైతన్య తపోవన ఆశ్రమంలో సమరోహణ నిర్వహించారు ఈ సందర్భంగా మాతా శివానంద సరస్వతిని సమితి ప్రతినిధులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విజయవాడ భాగ్ సమితి అధ్యక్షుడు రామనాథం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్, కార్యదర్శి శంకర్రావు, సమితి ప్రతినిధులు సాంబశివరావు, శివ, గోపాలకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి, మంగమ్మ, ఝాన్సీ, రంగనాయకమ్మ, సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లపై తెలుగుదేశం పార్టీ , జనసేన శ్రేణులు నిరసన



తాడికొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో తాడికొండ నుండి బడేపురం వెళ్లిమార్గంలో స్థానిక బీసీ కాలనీ వద్ద రోడ్లపై తెలుగుదేశం పార్టీ ,జనసేన శ్రేణులు నిరసన కార్యక్రమం చేయడం జరిగినది రోడ్డు మార్గంలో గుంతల పడి వాహనాలు వెళ్ళటానికి కూడా ఇబ్బందికరంగా ఉన్నా కూడా వాహనదారులు కింద పడి ఇబ్బందులు పడుతున్నా కూడా ఏ విధమైన చర్యలు తీసుకొని రోడ్డుని బాగు చేయటం కూడా లేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వ రరావు రాష్ట్ర సాధికార సమితి మేదర కన్వీనర్ ధూళిపాళ్ల యేసు బాబు నూతక్కి సంసోన్ పాలడుగు సామేలు దనేకుల హరిబాబు బండ్లమూడి లింగ య్యఎర్ర నరసింహారావు పెద్ది తిరుపతిరావు కందుల రామారావు జనాల గడ్డ చిన్న దనేకుల నాగేశ్వరరావు మొవ్వ రవి జొన్నలగడ్డ సదాశివరావు త్రిపురనేని అప్పారావు వెంపరాల రమేష్ రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ షాపులలో కాలం చెల్లిన మెడిసిన్స్ స్వాధీనం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విజిలెన్సు అడ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు గురువారం గుంటూరులోని పలు మెడికల్ షాపులపై దాడులు ఈ దాడుల్లో కాలం చెల్లిన మందులను స్వాధీనం చేసుకున్నారు విశ్వసనీయమైన సమాచారం మేరకు " బిల్లులు లేకుండా కాలం చెల్లిన అమ్మువున్నారని" సమాచారం అందింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు రెండు టీములు గా స్థానిక డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తో కలసి గుంటూరు నగరం లోని వివిధ ప్రాంతాల్లో సోమవారం ఆకస్మిక తనఖీలు నిర్వహించారు. కొరెటిపాడు , రైలు పేటల లోని 3 హెూల్ సేల్ మెడికల్ స్టోర్ లలో తనిఖీలు చేసి పలు లోపాలను కనుగొన్నారు. కొరెటిపాడు లోని పళని మెడికల్ ఫార్మసీ లో పెద్ద మొత్తంలో కాలం చెల్లిన మెడిసిన్స్ గుర్తించారు ఈ మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ లేకుండా మెడిసిన్స్ అమ్ముచున్నారు. మన ఫార్మసీ లో కూడా ఫార్మసిస్ట్ లేకుండా మెడిసిన్స్ అమ్ముచున్నారు.రైలు పేట లోని అంజనాద్రి మెడికల్ ఎంటర్ ప్రైజెస్ లో బిల్లులు లేకుండా, బిల్లులపై సంతకాలు లేకుండా హెూల్ సేల్ లో మెడిసిన్స్ అమ్ముచున్నారు. డ్రగ్స్ %డ% కాస్మెటిక్ రూల్స్ వుల్లంఘించి నందులకు గాను సదరు మెడికల్ షాపు యజమానులపై కేసులు నమోదు చేయటమే కాక లిపెద్ద మొత్తంలో కాలం చెల్లిన మెడిసిన్స్ కనుగొన్నారు వీరిపై కఠిన చర్యలు. తీసుకోవడంతో పాటు మెడికల్ ఫార్మసీ లైసెన్స్ రద్దు చేయాలని రిపోర్ట్ పంపించారు. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్స్ ఎ.శ్రీహరి రావు, ఎస్.శ్రీనివాసులు రెడ్డి, స్థానిక డ్రగ్ ఇన్స్పెక్టర్స్ ఎన్. మహేశ్, ఎస్.వి.ఎన్. పద్మ విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం జగన్ ఫిష్ ఆంధ్ర ఏర్పాటు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: భారతదేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ చేపల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందని, మత్స్యకారుల సంక్షేమం, అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మెయిన్ రోడ్డులోని అప్పాపురం కెనాల్ వద్ద నాలుగు ఫిష్ ఆంధ్ర స్టాల్స్ ను గురువారం ఎమ్మెల్యే రోశయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రోశయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారుల స్వయం ఉపాధికి ఆంధ్ర రాష్ట్రంలో అనేక యూనిట్లు ప్రారంభించారన్నారు. ప్రజల ధ్యేయంగా పెట్టుకొని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పౌష్టిక ఆహారం ను ప్రతి ఒక్కరికి సాలిన 8 కేజీల నుండి 20 కేజీల వరకు అందించటానికి ఫిషాంధ్ర సంస్థను ఏర్పాటు చేశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన గుంటూరు జిల్లా మత్స్య శాఖ అధికారి గాలి దేవుడు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 63 ఫిష్ ఆంధ్ర యూనిట్లు మంజూరు చేశామన్నారు. ఒక యూనిట్ కు 70 వేల రూపాయలు సబ్సిడీ అందజేస్తుందన్నారు. రూ 1.75 వేల లో మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారుడు భరించాలన్నారు. ఇప్పటివరకు 61 ఫిష్ ఆంధ్ర యూనిట్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇంకా జిల్లాలో పది లక్షలతో ఫిష్ కియోస్కో, కు 20 లక్షలతో సూపర్ యూనిట్, 50 లక్షలతో లాంజ్ యూనిట్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. నిర్మాణం పూర్తి అయిన తర్వాత వాటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. భారతదేశంలోనే రొయ్యలు చేపల ఉత్పత్తుల్లో, పట్టుబడిలో తృతీయ స్థానంలో ఉందన్నారు. దేశాలకు మత్స్య సంపద ఎగుమతుల్లో నాలుగో స్థానంలో ఉందన్నారు. భారత దేశంలోనే రాష్ట్రంలో మత్స్య సంపద ఉత్పత్తి లో 70 శాతం తో ప్రథమ స్థానంలో ఉందన్నారు. సాలిన మత్స్య సంపద వృద్ధిరేటు 11 శాతం నమోదయిందన్నారు.ఈ సభలో గుంటూరు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి జైనుల్లా ఖాన్, ఈహెచ్ ప్రసాద్, నిడుబ్రోలు ఎఫ్ డి ఓ ప్రశాంత్, పి ఎఫ్ ఏ లు, లబ్ధిదారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఫిక్కీ అవార్డు



మంగళగిరి మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మకమైన అవార్డును సొంతం చేసుకుంది. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో సమర్థవంతమైన పనితీరు కనబరిచి ఉత్తమ యూనివర్సిటీగా ప్రతిష్టాత్మక ఫిక్కీ పురస్కారాన్ని దక్కించుకుంది. ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ)వారు ఏటా విద్యా సంబంధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే ఉన్నత విద్యా సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రదానం చేస్తుంటారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఫిక్కీ 9వ ఉన్నత విద్యా పురస్కారాల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని ఉత్తమ యూనివర్సిటీగా ఎంపిక చేసి అవార్డును అందజేసింది. వర్సిటీ తరపున యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయకర్, క్వాలిటీ అష్యూరెన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కార్తీక్ రాజేంద్రలు నిర్వాహకుల నుంచి అవార్డును అందుకున్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 2017 నుంచి ఏటా విద్యార్థులకు నూరు శాతం ప్లేస్మెంట్స్ కల్పిస్తూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. పరిశ్రమల అంచనాలకు అనుకూలంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపర్చడమే పాఠ్య ప్రణాళిక, బోధనల్లో సమగ్రమైన మార్పులు చేపట్టి ఉత్తమ ఫలితాలను సాధిస్తోంది. ఫిక్కీ అవార్డు రావడానికి కారణమైన కార్పొరేట్ రిలేషన్స్ అండ్ కెరీర్ సర్వీసెస్ డైరెక్టరే ట్ కు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**డాక్టర్ కార్తీక్ కు యంగ్ సైంటిస్ట్ అవార్డు**

త్రివేంద్రం లోని బయోటెక్ రీసెర్చ్ సొసైటీ 2022 సంవత్సరానికి గాను పరిశోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్న శాస్త్రవేత్తలకు అవార్డులను వెల్లడించింది. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఎన్విరాన్మెంట్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ కార్తీక్ రాజేంద్రను ప్రతిష్టాత్మక 'యంగ్ సైంటిస్ట్ అవార్డును ప్రకటించింది. త్రివేంద్రలోని రెసిడెన్సి హెూటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ జీడీ యాదవ్ చేతుల మీదుగా కార్తీక్ అవార్డును అందుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో డాక్టర్ కార్తీక్ రాజేంద్రన్ జరుపుతున్న పరిశోధనలు, పబ్లికేషన్లను దృష్టిలో పెట్టుకుని బయోటెక్ రీసెర్చ్ సొసైటీ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ పురస్కారం కింద రూ.25 వేల నగదు పారితోషికం, మొమెంటో, ప్రశంసాపత్రాన్ని కార్తీక్ రాజేంద్ర కు అందజేశారు.

# నారా లోకేష్ సహకారంతో కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరిలో మహిళల జీవనోపాధి, ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్లో గురువారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమి షన్లు పంపిణీ చేశారు. 34వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 65 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మంగ ళగిరి నియోజకవర్గంలో మహిళల ఆర్థికా భివృద్ధి, ఉపాధికి ఉచిత కుట్టు శిక్షణ తరగతులు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. నారా లోకేష్ సహకారంతో కుట్టు మిషన్లను ఉచితంగా అందించడంతో పాటు శిక్షణా కాలంలో కావల్సిన స్టేషనరీ, మెటీరియల్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సర్వనాశం చేశారని దుయ్యబట్టారు. సంపద సృష్టించడం ద్వారానే సంక్షేమం సాధ్యమన్నారు. ప్రస్తుతం అధిక ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ టీడీపీని అధికా రంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ కార్యదర్శి సింహాద్రి బేబీ రాణి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ, మంగళగిరి నియోజకవర్గ అంగన్వాడీ సెల్ కార్యదర్శి గడ్డిపాటి తులసి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ తోనే సంక్షేమ పథకాలు సాధ్యం : ఆకుల వెంకటేశ్వరరావు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు సాధ్యమవుతుందని పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పురపాలక సంఘ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ కు.. జగనే ఎందుకు కావాలి అంటే ..సంబంధించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు మున్సిపల్ కమిషనర్ సిఎంఈ నయీమ్ అహ్మద్ అధ్యక్షత వహించారు. పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో "ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమము" లో భాగంగా ఏర్పాటు చేసిన డిస్ప్లే బోర్డును పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎంఏ మహమ్మద్ ఆవిష్కరించారు. అనంతరం వైసిపి పతాకాన్ని ఎగురవేశారు. ఈ పురపాలక సంఘ కార్యాలయం పరిధిలోని టీచర్స్ కాలనీ 1 వార్డు, 16, 17 వార్డుల్లో ఈ కార్యక్రము నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైఫుల్ల, గుంటూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎం ఏ మొహమ్మద్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ అమెరినేని సాంబశివరావు, వైసీపీ యువనేత ఆకుల రామ్మోహన్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మాము, కొల్లేరు శ్రీనివాసరావు, డి గోపి, మాజీ కౌన్సిలర్లు ఎం అనిలా కుమారి, షేక్ షర్మిల, గేరా కుమారి, లతోపాటు ముప్పర్తి ప్రమీల, మంద్రు అనిత,రమణరెడ్డి,జిల్లా కన్వీనర్లు, గృహ సారదులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు హాజరయ్యారు.

## 8వ బూత్ లో తెదేపా మేని ఫెస్టో



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: తెదేపా మేని ఫెస్టో ప్రజల్లో ఆదరణ పొందుతుందని మాజీ ఎంపీటీసీ సభ్యులు, తెదేపా నాయకులు నల్లిబోయిన నాగేశ్వరరావు పేర్కొన్నారు.రూరల్ మండలం కొలకలూరు గ్రామంలోని 8వ బూత్ వద్ద బాబు షూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించి ఓటర్లకు మేనిఫెస్టో కార్డును అందజేశారు.ఈ సందర్భంగా నల్లిబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేని ఫెస్టో ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుంటూరు కృష్ణ మోహన్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పఠాన్ కరిముల్లా,మాజీ సైనికుడు నీలం శ్రీనివాసరావు,అజీజ్,కలకొండ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాడిపర్తి వారి ఇంట శుభకార్య వేడుకల్లో యువ నేత కోడెల శివరామ్



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు, కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు గాడిపర్తి వారి ఇంట శుభకార్య వేడుకల్లో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం పాల్గొన్నారు. నరసరావుపేటకు చెందిన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు గాడిపర్తి రామాంజనేయులు మనమరాలు చిన్నారి వేదశ్రీ కి నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమం గురువారం నరసరావుపేటలోని కోమల కన్వెన్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం చిన్నారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించాలని దీవించారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు పై అవగాహన కార్యక్రమం




పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ అక్టోబర్ 30 ం ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం పిడుగురాళ్ల మండల నోడల్ ఆఫీసర్ జి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది. గురువారం ఉదయం పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద పట్టణంలోని సచివాలయాలు, మెప్మా తదితరులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ, తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరినారు. ఓటు ఎంతో విలువైందని ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి భారతీయుడు విధి అన్నారు. ఓటు ద్వారానే ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చు అని అన్నారు. అవగాహన ర్యాలీ ఆర్ అండ్ బి బంగ్లా నుండి జానపాడు రోడ్డు వరకు అక్కడ నుండి తిరిగి ఆర్ అండ్ బి బంగ్లా వరకు జరిగింది. ఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్న పిడుగు రాళ్ల తహసిల్దార్ కె యస్ చక్రవర్తి, మెప్మా సీ ఎం ఎం జి శ్రీనివాసరావు, సి ఓ కె శ్రీనివాసరావు, బూత్ లెవెల్ ఆఫీసర్స్, మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటికి ట్యాప్ కనెక్షన్ లు ఇచ్చేందుకు శంకుస్థాపన



మాచవరం, మేజర్‌న్యూస్: మాచవరం మండలం మాచవరం గ్రామం నందు జలజీవన్ మిషన్ ద్వార ఇంటి ఇంటికి ట్యాప్ కనెక్షన్ లు ఇచ్చేందుకు శంకుస్థాపన చేసిన మన గౌరవ శాసన సభ్యులు శ్రీకాసు మహేష్ రెడ్డి గారు మరియు మండల వైఎస్సార్సీపీ నాయకులు. పాల్గొన్నారు.

# విలేజ్ క్లినిక్లతో మెరుగైన వైద్యం: ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ విలేజ్ క్లినిక్లు ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. రెంటచింతల మండల లోని రెంటాల గ్రామంలో కొత్తగా నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు వైద్యసేవల కోసం దూరం వెళ్లాల్సిన అవసరం రాకూడదనే ప్రభుత్వం విలేజ్ క్లినిక్లు ఏర్పాటు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వాలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైద్యాధికారి నర్రా కృష్ణారెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి,రెంటచింతల ఇంచార్జ్ సర్పంచ్ పేర్ల ముత్తయ్య జిల్లా జేసీసీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి ,



పమ్మీ సీతారెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, లచ్చిరెడ్డి, దుర్గి మిర్చి యార్డు వైస్ చైర్మన్ ఆదురి ఇన్నారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం: రామచంద్రారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో 19, 20, 21 వార్డులలో గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి అనుకూలంగా ఉండే అవకాశం స్పష్టంగా కనబడుతుందని, కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం ఎలా ఉందో అదే పరిస్థితి మన ఆంధ్రప్రదేశ్లో పునరావృతం కాబోతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు వంగపాటి నాగరాజు, చిమట వెంకటేశ్వర్లు, షేక్ బాబు, కొమ్ము కోటేశ్వరరావు, మౌలాలి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం-16,93,056

దుర్గి,మేజర్‌న్యూస్ :మండల పరిధిలోని అడిగోప్పల గ్రామం శివారు నిదానంపాడు అగ్రహారంలో వేంచేసి యున్న అడిగోప్పల శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలను లెక్కించగా రూ .16,93,056/ ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహాధికారి శ్రీగిరి రాజు నరసింహబాబు తెలిపారు. 48 రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులు హుండీల్లో సమర్పించుకున్నారు. గురువారం ఆలయ ముఖమండపంలో పర్యవేక్షణాధికారిగా పేటసన్నిగళ్ళ గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సైదమ్మ బాయి గారి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు. ఆలయ సిబ్బంది నగదును డీనామినేషన్ ప్రకారం వేరుచేసి కట్టలు కట్టా



రు. నగదును బ్యాంకు అధికారులు కౌంటింగ్ మిషన్ ద్వారా లెక్కింపు చేసుకుని అమ్మవారి ఖాతాలో జమచేసి రశీదును ఆలయ అధికారులకు అందజేశారు. హుండీ లెక్కింపులో ఆలయ అధికారులు మరియు కరాలపటి సుబ్బారావు,కలవల వెంకటేశ్వర్లు, ఎన్ ఎం ఆర్ సిబ్బంది, అర్చక,పరిచారిక,నాయిబ్రాహ్మణులు, భక్తులు, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్న క్యాంటీన్ సేవలు: బుచ్చిబాబు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ఎంతోమంది అభాగ్యుల ఆకలి తీరుస్తున్నాయని ఆ పార్టీ నాయకులు జవ్వాజి బుచ్చిబాబు అన్నారు. గురువారం టిడిపి నాయకులు క్యాంటీన్ ద్వారా అందజేస్తున్న సేవల పనితీరు పరిశీలించారు. అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు, యాచకులకు, కార్మికులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నామని బుచ్చిబాబుపేర్కొన్నారు. గడియార స్తంభం సెంటర్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద 645 మందికి భోజన సదుపాయం కల్పించామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయ్‌శంకర్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## పలుకూరు సర్పంచిగా బంకా పిచ్చమ్మ

బొల్లాపల్లి, మేజర్‌న్యూస్: మండలంలో పలుకూరు గ్రామంలో బంకా పిచ్చమ్మ, సర్పంచిగా పదవీ స్వీకారం చేశారు. కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబు సమక్షం లో పదవీ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, సర్పంచిగా బంక పిచ్చమ్మ ప్రజలకు సేవ చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ముందు కు సాగిపోవాలని అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్ర మం లో ఆయన పాల్గొన్నారు. అర్హులైన పేద ఎస్సీలకు ప్రభు త్వం ద్వారా మంజూరు అయిన జగనన్న ఇళ్ల పట్టాలను బొల్లా గిరిబాబు చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదా రులకు పట్టాలు పంపిణీ చేశారు.



## అన్నవరపు కిషోర్ కు మాతృ వియోగం



నాదెండ్ల, మేజర్ న్యూస్: రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు అన్న వర కిషోర్ కు మాతృ వియోగం కలిగింది. నరసరా వుపేటలోని వారి గృహంలో ఆమె తుది స్వాస విడిచారు. విషయం తెలుసు కున్న స్థానిక నాయకులు వారి గృహానికి వెళ్లి ఆమె పార్థవ ఉదేహానికి అంజలి ఘటించారు. వారి కుటుంబానికి సంతాపం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వంజ ముత్తయ్య, సాతులూరు రవి తో పాటు పలువురు మాల మహానాడు సభ్యులు వున్నారు.

## అదనపు గదుల ప్రారంభోత్సవం



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెల్లటూరు రోడ్డు లోని హనుమన్ నగర్ 2వ లైన్ నందు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) నందు సుమారు కోటి నలభై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి లు గా పాల్గొని, నూతన భవనాన్ని , నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ లను ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి , వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తో పాటు సంబంధిత అధికారులు, నియోజక వర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని కారంపూడి రోడ్ లో గల బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు అర్హులైన వారికి వ్యవసాయ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిలు గా పాల్గొని,అర్హులైన వారికి పట్టాలను పంపిణీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి , వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు లు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. వారితో పాటు జిల్లా, మండల స్థాయి రెవెన్యూ శాఖ అధికారులు, నియోజక వర్గ స్థాయి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దేవస్థానం పనులను పరిశీలించిన గోపీనాద్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని పురుషోత్తమ పట్నంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు కళ్యాణ మండపం పనులను వైసిపి యువ నాయకులు విడదల వేణు గోపీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేట ప్రాంతంలో టిడిడి వారి కళ్యాణ మంటపం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి సంస్థల డైరెక్టర్లు పేర్ని వీం నారాయణ సాదినేని హనుమంతరావు పాల్గొన్నారు.

# లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్ : ముమ్మిమాడివరం నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రథసారధి నారా లోకేష్ గారు చేస్తున్న యువగళం పాదయాత్రలో గురువారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకు లు మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ నారా లోకేష్ తో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల గురించి వివరించారు. లోకేష్ మన్నవ మోహనకృష్ణ తో మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం చేసే అరాచకాల నుండి రాష్ట్రాన్ని, ప్రజలను రక్షించుకోవాలి. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటా నికి ప్రతి ఒకరు కృషి చేయాలి. తెలుగుదేశం పార్టీ కి నిస్వార్థం గా పనిచేసే మన్నవ మోహన కృష్ణ లాంటి వారికీ తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని నారా లోకేష్ మన్నవ మోహన కృష్ణ కి భరోసా ఇచ్చారు.

# ఆధునిక మహిళ ప్రపంచాన్ని తిరగరాస్తుంది



తాడేపల్లి మేజర్ న్యూస్ : ఆధునిక మహిళ ప్రపంచాన్ని తిరగరాస్తుంది గురజాడ వర్ధంతి సభలో విశ్రాంత ప్రధాపోపాధ్యాయు రాలు సత్యవతి ఆధునిక మహిళ తన శక్తియుక్తులతో ప్రపంచాన్ని తిరగరాస్తుందని రచయిత, విశ్రాంత ప్రధానోధ్యాయురాలు కావూరి సత్యవతి అన్నారు. గురువారం మహిళా సాధికారత, గురజాడ 108వ వర్ధంతి సభలు తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్లోని కుట్టు శిక్షణా కేంద్రం, కుంచనపల్లి అరవింద హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలకు తాడేపల్లి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, అరవింద ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షత వహించారు. సత్యవతి మాట్లాడుతూ బ్రిటీష్ పాలన పోయి స్వాతంత్ర్యం వచ్చినా మూఢనమ్మకాలు, పురుషాధిక్య సమాజం అలాగే ఉన్నాయని వివరించారు. పదేళ్ల అమ్మాయికి 40 ఏళ్ల వ్యక్తితో పెళ్లి చేసే సంప్రదాయం నెలకొని ఉందని చెప్పారు. భర్త చనిపోతే తెల్ల చీర కట్టుకోవాలని, బొట్టు పెట్టుకోకూడదని, బజారులో తిరగకూడదని, ఎవరికీ ఎదురుగా రాకూడదని ఇలాంటి దురాచారాలు అన్నింటినీ ఆనాటి పురుషాధిక్య సమాజం ప్రోత్సహించిందని వివరించారు. భర్త చనిపోతే బతికున్న భార్యను కూడా ఆయన చితిపై పెట్టి సతీసహగమనం దురాచారం వేళ్లానుకుని ఉండేదని చెప్పారు. గురజాడ, రాజారామ్మోహన్రాయ్, జ్యోతిరావు పూలే తదితర మహానీయులు ఈ దురాచారాలను ఎండగట్టారని తెలిపారు. గురజాడ వీటిని చిన్నతనం నుంచే గమనించి పూర్ణమ్మ జీవితగాథను ప్రజలకు హత్తుకునే లాగా ముఖ్యంగా మహిళల గుండెను తాకే విధంగా రచనలు చేశారని చెప్పారు. పూర్ణమ్మ కథ చదివితే, బుర్రకథ, పాట రూపంలో కళా ప్రదర్శనలు ఇస్తే ఇప్పటికీ కళ్ల వెంట నీళ్లు తెప్పిస్తుందని తెలిపారు. ఇప్పటికీ పాఠ్యాంశాల్లో పూర్ణమ్మ జీవిత కథ ఉండటం మంచిదన్నారు. తన రచనల ద్వారా గురజాడ మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. కన్యాశుల్కం నాటకంలో గిరీశం, రామప్ప, లుబ్ధ, విష్ణువర్ధన్, మధురవాణి పాత్రలు సమాజంలో మన కళ్ల ముందు కదలాడుతున్నట్లు ఉంటాయని పేర్కొన్నారు. సమాజంలో పాతుకుపోయిన మూఢాచారాలను పోగొట్టడానికి ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. భర్తలు చనిపోయిన మహిళలకు ఆనాడు పునర్వివాహాలు జరిపించారని చెప్పారు. ప్రస్తుత సమాజంలో ఒకటి అర సంఘటనలు మినహా యుక్త వయసు వచ్చిన తరువాతే పెళ్లిళ్లు జరుగుతున్న విషయాన్ని గమనించాలన్నారు. ఆత్మాభిమానం, స్వాభిమానం, అభిమానంతో బతకాలని మహిళలకు సూచించారు. మహిళా రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర బాధ్యులు పి.మురళీకృష్ణ మాట్లాడుతూ తాడేపల్లిలో మహిళా కుట్టుశిక్షణా నైపుణ్య శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో రెండు బ్యాచ్లు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారత కోసం ఎంబ్రాయిడరీ లాంటి శిక్షణ కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా శక్తియుక్తులను వెలికితీయాలని మహిళలను కోరారు. తాడేపల్లి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంబివికె బాధ్యులు పి.విజయ, తాడేపల్లి విజ్ఞాన కేంద్రం బాధ్యులు గాదె సుబ్బారెడ్డి, అరవింద హైస్కూల్ ప్రిన్సిపల్ బి.ఇంద్రాణి, ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ పాల్గన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయ స్థాయి పేటెంట్



చేబ్రోలు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయి పేటెంట్ మంజూరయ్యిందని వర్సిటీ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ ఎన్.ఎస్.సంపత్ కుమార్, డాక్టర్ దిరిశాల విజయరాము, ముగ్గు రు విద్యార్థులు సంయుక్తంగా ప్రతిపా దించిన " యాన్ ఎడిబుల్ ఫ్లేవర్ ఎన్ హ్యాన్స్ ఫ్రమ్ పెరిగోప్తలిస్ పార్దాలిస్" అనే అంశానికి ప్రముఖ ఇంటెలెక్చు వల్ ప్రాపర్టీ ఇండియా అథారిటీ పేటెంట్ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. వీరు ప్రతిపాదిం చిన ఈ పేటెంట్కు 20 సంవత్సరాల పాటు హక్కులు ఉంటా యని పేర్కొన్నారు. ఈ పేటెంట్ ప్రతిపాదనలో బయోటెక్ విద్యార్థులైన కే.మృదులా చౌదరి, టీ.సతీష్ కుమార్, జే.జాస్మిన్ రెడ్డి ముఖ్య భూమిక పోషిం చారని తెలిపారు. పెరిగోప్తలిస్ అనే చేప కొల్లేరు సరస్సుల్లో విరివిగా లభిస్తూ మిగిలిన అన్ని చేపలకు హానికలగచేస్తూ పర్యావరణ అసమతుల్యా నికి కారణమవుతున్న తరుణంలో ఈ ఇద్దరు అధ్యాప కులు, బయోటెక్నాలజీ విద్యార్థులు కలిసి ఈ సమ స్యను విశ్లేషించారు. ఈ చేప నుంచి పోషక విలు వలు కలిగిన పొడిని బయోటెక్ పద్ధతిలో రూపొం దించి తినుబండారాల తయారీలో వీటిని ఉపయోగించవచ్చునని కనుగొన్నారు. మిక్కిలి ఇష్టముగా తీసుకునే తినుబండారాలలో ఉండుట వలన పిల్లల్లో పోషక విలువలు పెరుగుటకు అంతర్లీనంగా ఈ పొడి దోహదపడుతుందని వెల్లడించారు. జాతీయ స్థాయి పేటెంట్ పొందిన అధ్యాపకులు డాక్టర్ ఎన్.ఎస్.సంపత్ కుమార్, డాక్టర్ దిరిశాల విజయరాములను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ప్రత్యేకంగా అభినందించారు.

# పొన్నూరు రూరల్ గ్రామం చింతలపూడి గ్రామంలోఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి?



పొన్నూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చింతలపూడి గ్రామం లో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన పార్టీ మండల నాయకులు. మౌలిక సదుపాయాల కల్పన దిశగా చింతలపూడి గ్రామాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కోట్లాది అంజి రూపాయలను గ్రామ ప్రజలకు నేరుగా, సంక్షేమ పథకాల ద్వారా గాని, వివిధ మౌలిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అందజేసిన వైనం. ఇది ప్రజా ప్రభుత్వం. గత ప్రభుత్వాల్లో ఎన్నడూ లేని విధంగా మన జగనన్న ప్రభుత్వంలో పూర్తి పారదర్శకంగా సుపరిపాలన చేస్తూ అందరి మన్ననలు పొందుతూ అభివృద్ధియే మంత్రంగా కొనసాగుతున్న మన జగనన్న ప్రభుత్వం. ప్రతి కుటుంబంలో చిరునవ్వులతో కూడిన సంతోషాన్ని సంక్షేమ పథకాల ద్వారా ఇచ్చిన పరిస్థితి. ప్రతి ఇంటికి లబ్ధి పొంది ఉంటే ఒక్కసారి ఆలోచించి మా ప్రభుత్వానికి సహకరించండి అనే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారని ఘంటా పదంగా ఈరోజు చెప్ప గలిగే పరిస్థితి. కావున ప్రతి వ్యక్తి మనసుతో ఆలోచించి మనకు జరిగిన మంచి గురించి ఆలోచించి తీసుకో వాల్సిందిగా కోరిన పార్టీ మండల ప్రజా ప్రతినిధులు .. కార్యక్రమ తదనంతరం ప్రతి గ్రామంలో పల్లె నిద్రలో పాల్గొంటున్న మండల పార్టీ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాస రావు, పార్టీ మండల అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, పొన్నూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షు లు మనోహర్ ,మండల పార్టీ బిసి ప్రధాన కార్యదర్శి దాసరి శివరామకృష్ణ, మండల మైనార్టీ సెల్ సర్దార్, పార్టీ గ్రామ నాయకులు చిగురుపాటి సుబ్బా రావు, మేరీగల శ్రీనివాసరావు , తమిర్చి సోమన్న దొర,నల్లమోతు రవీంద్రబాబు, రావిపాటి సుభాష్ చంద్రబోస్ గారు, మారుపూడి శంకర్, బొజ్జ వరలక్ష్మి, గోరా, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామమరియు మండల నాయ కులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ పాల్గొనడం జరిగింది.

# నేత్ర బాధితులకు బజరంగ్ భరోసా - అంబటి మురళీకృష్ణ వెల్లడి



చేబ్రోలు, మేజర్ న్యూస్ : నేత్ర సమస్యల బాధితులకు బజరంగ్ ఫౌండేషన్ సేవల ద్వారా పరిపూర్ణ విశ్వాసం, భరోసా కల్పిస్తున్నదని ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ తెలిపారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామంలో బజరంగ్ ఫౌండేషన్ నేత్ర జ్యోతి కార్యక్రమం ద్వారా గురువారం ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంతృప్తి స్థాయిలో సంక్షేమం నినాదంతో ఏపీలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని కొనియాడారు. మానవత్వం, సామాజిక సేవ, జగనన్న స్ఫూర్తి కలగలిసి బజరంగ్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలే లక్ష్యంగా సేవలందిస్తున్నామని తెలిపారు. బజరంగ్ నేత్రజ్యోతి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పనిచేస్తోందని, ఈ సేవా కార్యక్రమాల ను ఎక్కడికక్కడ ఏ ఊరికి ఆ ఊరిలో ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని చెప్పారు. గత 11 నెలలుగా వేలాది మందికి పైగా ప్రజలకు నేత్ర జ్యోతి ద్వారా వైద్య పరీక్షలు జరిపించి, అవసరమైన సామాజిక సేవ విభాగ బృందం గత రెండు రోజు లుగా సుద్దపల్లి గ్రామంలో ప్రచారని తెలిపారు. బజరంగ్ సామాజిక కొనసాగించి, అవసరం ఉన్న వారంతా కళ్ళజోళ్ళను పొందేందుకు సహకరించా రు. కళ్ల జోళ్ళు అవసరమని నిర్ధారణ అయిన వారికి కేవలం 5 రోజుల్లోనే వారి లోపం ఆధా రంగా 689 వ్యక్తిగత కళ్ళజోళ్ళను సిద్ధం చేసి, వారికి అందజేయడం పట్ల గ్రామస్తులు ధన్యవా దాలు తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి రాకపోకలకు ప్రత్యేక వాహనాలను కూడా ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పారదర్శకపాలన అందిస్తున్నాం



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పారదర్శకమైన ప్రాణాలు అందిస్తున్నామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కత్తర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు గురువారం తుళ్లూరు మండలం పెదపరిమి లో గురువారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎవరూ చేయనటువంటి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు ఆయన పాలనలో అందరూ సుఖసంతోషాలతో ఉన్నారని తెలిపారు ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఒక మహత్తరమైన కార్యక్రమం అని చెప్పారు ఎందుకంటే ఆయన చేసిన మంచి పనులు గురించి ప్రజలు తెలుసుకోవాలని చెప్పారు ఎటువంటి దాపరికం లేకుండా నిబద్ధతగా ఆయా గ్రామాలకు కేటాయించిన నిధుల గురించి పట్టిక రూపంలో బట్టబయలు చేస్తున్నట్టు వెల్లడించారు ఇటువంటి కార్యక్రమాలు ఎవరు చేయలేదన్నారు చంద్రబాబు నాయుడు తన పాలనలో ప్రజలను మాయ చేశారని తెలిపారు అలా కాకుండా ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పారదర్శకంగా పనిచేస్తున్నా రని చెప్పారు ఇటువంటి ముఖ్యమం త్రిని తిరిగి గెలిపించుకుంటే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి అమలు జరుగుతాయని తెలిపారు ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి బుజస్కంధాలపై ఉందన్నారు కార్యక్రమంలో పలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన మునగోడు వాసులు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ లో చేరికలు పెరిగాయి. రాష్టర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి ఎంతోమంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. అమరావతి మండలం మునగోడు గ్రామానికి చెందిన 13కుటుంబాల వారు వైఎస్సార్సీపీలో చేరారు. నంబూరు శంకరరావు సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని.. ఎవరికి ఏ అవసర మొచ్చినా.. తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు.వైఎస్సార్సీపీలో చేరిన వారిలో బంకా ప్రవీణ్, పరిశుధం, బాబు, సుసిల ,కిషోర్, కృపమణీ ,నేలపాటి చిన్న కోటేశ్వరావు, బంకా కోటయ్య, కోమవరపు శ్రీకాంత్, బంకా లుధర్, బంకా రామకోటి, నేలపాటిచిన్నోడు తదితరులున్నారు.

# నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు విడుదల

### ఏపీ జల వనరుల శాఖ అధికారులు, భారీ పోలీసు భద్రత బలగాల సమక్షంలో...



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుండి నీటిని విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐదు టీఎంసీల వాటా నీరు రావాల్సి ఉండగా బుధవారం రాత్రి ఏపీ ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ డ్యాం పై భారీగా మోహరించిన ఏపీ పోలీస్ బలగాలు ఏపీలో భాగమైన 13వ గేటు వద్ద ఐదు అంచల కంచెను ఏర్పాటు చేశారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పోలీస్ బలగాల ఉద్రిక్త నడుమ ఎట్టకేలకు గురువారం ఉదయం 12 గంటలకు ఏపీ జన వనరుల శాఖ అధికారులు భారీ పోలీస్ భద్రత బలగాల సమక్షంలో సాగర్ కుడి కాలువ ఐదవ గేటు ద్వారా మొదట 2000 క్యూసెక్కుల నీరును విడుదల చేశారు. అనంతరం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కుడి కాలువ రెండు గేట్లు ద్వారా 3300 క్యూసెక్కుల నీటి విడుదలను పెంచారు. అలాగే ఇరు రాష్ట్రాల సరిహద్దు భారీగా పోలీసు బలగాలను మోహరించి వాహనాల రాకపోకలను కొంతసేపు నిలిపివేశారు.

ఏపీకి రావలసిన నీటి వాటా విషయంపై ఏపీ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందంటూ పలువురు ఏపీ రైతాంగం, ప్రజలు హర్షం వ్యక్తపరిచారు.

# సత్తెమ్మతల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేయండి: ఎమ్మెల్యే

### మాదిపాడు సత్తెమ్మ తల్లి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



పెదకూరపాడు మేజర్‌న్యూస్: అచ్చంపేట పరిసర ప్రాంత ప్రజల కొంగు బంగారమైన సత్తెమ్మ తల్లి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు.

మాదిపాడు సమీపంలోని అటవీ ప్రాంతంలో వెలసిన సత్తెమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరయ్యారు. నూతన కమిటీ సభ్యుల చేత దేవాదాయశాఖ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. దేవస్థాన కమిటీ ఛైర్మన్‌గా కొరివి వెంకట నరేష్, బోర్డు సభ్యులుగా భూక్యా సీతా బాయి, మూఢావత్ బద్రియానాయక్, మునగాల వెంకటనరసమ్మ, పాతూరి హనుమయ్య, నంబూరి మహేష్, కంబాల నరసమ్మ, వల్లపరపు నాగమణి, తూమాటి వెంకటరమణతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులగా కొరివి పెద్ద సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. సత్తెమ్మ తల్లి ఆలయాన్ని గత నాలుగేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసింద న్నారు. అటవీ శాఖ అనుమతులు తెచ్చి ఆలయానికి రోడ్డు నిర్మించామన్నారు. ఆలయం వద్ద బోర్లు, భక్తుల కోసం షెడ్లు నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఆలయాన్ని కేవలం నిధులు సమకూర్చే ఆదాయ వనరు గానే భావించారన్నారు. తండా నుంచి ఆలయానికి రోడ్డు మార్గం కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ కూడా ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో ముందుండాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ని ఘనంగా సన్మానించారు.

# మండలాలకు చేరిన అయోధ్య శ్రీరాముని అక్షింతలు



వినుకొండ, మేజర్‌న్యూస్: శ్రీ రామ జన్మభూమి అయోధ్య నుండి అక్షింతలు ప్రతి భక్తునికి చేరే ప్రణాళికలో భాగ ంగా శ్రీరాముని పవిత్ర పూజ అక్షింతలు ఈరోజు పల్నాడు జిల్లాలోని వివిధ మండలాలకు వినుకొండ నుండి పంప డం జరిగింది. కొద్దిరోజుల క్రితం రాష్ట్ర శాఖ నుండి వివిధ జిల్లాలకు ఈ పవిత్ర అక్షింతలు పంపగా పల్నాడు జిల్లాకు సంబంధించి, వినుకొండలో శోభ యాత్ర నిర్వహించి, ఆ అక్షింతలను స్థానిక కొత్తపేట పట్టాభిరామాలయం లో ఉంచారు. తదుపరి కొద్ది రోజులు పాటు పూజ, భజన, చాలీసా పారా యణములతో వృద్ధిచేసి, కలశాలలో నిక్షిప్తం చేసి, వివిధ మండలాలనుంచి వచ్చిన కార్యకర్తలకు ఆ కలశాలను అందజేశారు. ఆ కలశాలను ఆయా మండలాలలోని దేవాలయాలలో ఉంచి పూజ, భజన, చాలీసాలతో వృద్ధిపరిచి తదుపరి అన్ని గ్రామాలకు, భక్తులకు అందించే ఏర్పాటు చేయనున్నట్లు విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ తెలియజేశారు. జనవరి 22న అయోధ్యలో ప్రతిష్ట సందర్భంగా .. జనవరి ఒకటి నుంచి ఆ అక్షింతలను, భగవంతుని ఆశీస్సులుగా, సకల శుభాలను కోరుతూ ప్రతి భక్తుని ఇంటికి చేర్చనున్నట్లు రవికుమార్ చెప్పారు.వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఈ కలశాలను తమ శిరస్సుపై ధరించి, జైశ్రీరామ్ నినాదా లతో, రామరాజ్యాన్ని కోరుతూ చిన్న ర్యాలీ నిర్వహించి అన్న ప్రసాదం అనంతరం తిరిగి వారి వారి మండలా లకు సాగిపోయారు. సత్తెనపల్లి కార్యవాహక ప్రతాప నరసింహ శాస్త్రి, పట్టణ పురోహితులు ఎడవల్లి శ్రీనివాస శర్మ, భాగవతుల రవికుమార్ కార్య క్రమ ప్రాధాన్యతను, లక్ష్యాలను, విధి విధానాలను వివరించారు.ఐతా రామా రావు, మిత్తింటి కృష్ణ ఆంజనేయులు, కొలిశెట్టి సుబ్బారావు, గజవల్లి నాగ పవన్‌కుమార్, గోనుగుంట్ల గంటా రావు, భద్రయ్య, శ్రీమతి జొన్నలగడ్డ రాజేశ్వరి తదితర విశ్వహిందూ పరిషత్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ పై అవగాహన

మాచర్ల, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి డిగ్రీ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మరియు డేటా సైన్స్ విద్యార్థిని విద్యార్థులు ఇంటర్నేషనల్ కంప్యూటర్ సెక్యూరిటీ డే నిర్వహించారు. ఇందులో భాగంగా ఆన్లైన్లో జరిగే మోసాలను గురించి, అలాగే మన కంప్యూటర్ లో ఉండే వ్యక్తిగత వ్యవస్థాగత సమాచారాన్ని డేటా ని భద్రంగా ఉంచుకోవడానికి ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై మాచర్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆంధ్రాబ్యాంకు మరియు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వినియోగదారులకు అవేర్నెస్ ను కల్పించారు. అలాగే ఎస్ కే బి ఆర్ జూనియర్ కాలేజ్, మరియు శ్రీహర్ష జూనియర్ కాలేజ్ నందు కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఎడ్యుకేట్ చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమాలను తమ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో చిత్తశుద్ధితో నిర్వహించారని కోఆర్డినేటర్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాధినేత డాక్టర్ పి భారతి దేవి మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మీకుమారి తెలియజేస్తూ తమ విద్యార్థులకు అభినందనలను అందజేశారు.



# మసీదుల సందర్శన



వినుకొండ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని వక్ఫ్‌బోర్డు పర్యవేక్షణలో ఉన్న అన్ని మసీదుల సందర్శన కార్యక్రమం నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల ప్రకారం బాపట్ల వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ ఇమామ్ హుస్సేన్, వినుకొండ ఐదు మండలాలలోని వక్ఫ్‌బోర్డు పర్యవేక్షణలో ఉన్న అన్ని మసీదులను సందర్శించారు. షేక్ ఇమామ్ హుస్సేన్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముస్లింల పక్షపాతి అని మసీదుల నిర్వహణ కోసం ప్రతి నెల ఇమామ్ కు 10,000 మరియు మౌజన్ లకు 5,000 మసీదు ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాక ఈ పర్యవేక్షణ కార్యక్రమం ద్వారా మసీదులో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేకంగా లక్ష రూపాయలు 1,00,000 మసీదు ఎకౌంట్లో వేయడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా మసీదులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిఎస్ ఖాన్, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ అద్దంకి హాఫీస్ గౌస్ భాషా, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, పట్టణ కార్యదర్శి హిప్పీ జానీ, వైకాపా నాయకులు జంపఖానాల జిలాని, నాగూర్, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.